teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

## ప్రతినెలా రెండు సార్లు కేబినెట్ సమావేశం

### పాలనాపరమైన అంశాలపై సర్కార్ నిర్ణయం

### మంత్రివర్గ భేటీ ఏర్పాట్లకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

తెలంగాణ బ్యూరో, జూన్ 06 (తీన్మార్ న్యూస్): పాలనాపరమైన అంశాలకు సంబంధించి తెలంగాణ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రతినెలా రెండు సార్లు కేబినెట్ సమావేశం నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రతి నెల మొదటి, మూడో శనివారం మంత్రివర్గ భేటీ ఏర్పాట్లకు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచనాప్రాయంగా ఆదేశాలు కూడా జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనులపై క్రమం తప్పకుండా ఆ సమావేశాల్లో శాఖ వారీగా సమీక్షలు నిర్వహించనున్నారు. విధాన పరమైన నిర్ణయాల్లో వచ్చిన గ్యాప్‌ను ఫుల్‌ఫిల్ చేసేందుకే నెలలో రెండు సార్లు కేబినెట్ భేటీకి నిర్ణయం తీసుకున్నట్లుగా ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.



ములుగు | సంపుటి : 04 | సంచిక : 8 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 7 జూన్ 2025 | పేజీలు : 08 | వెల ' 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.



## కేటీఆర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ

రూ.25 వేల కోట్లు కమీషన్ ఆరోపణలపై వివరణ ఇవ్వాలి

.. వివరాలు 2లో



# రేషన్ కార్డుదారులకు అలర్ట్

ఇక అక్రమాల, నకిలీలకు చెక్

కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా రేషన్ పంపిణీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా మరియు పారదర్శకంగా మార్చడానికి అనేక చర్యలు తీసుకుంటోంది. దీనిలో అత్యంత ముఖ్యమైనది రేషన్ కార్డుదారులందరూ తమ రేషన్ కార్డు e-KYC% (ఎలక్ట్రానిక్ నో యువర్ కస్టమర్) ప్రక్రియను పూర్తి చేయాలని కోరడం. ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి జూన్ 30, 2025 వరకు గడువు ఇవ్వబడింది. e-KYC కి ఆవశ్యకతకు కొన్ని ముఖ్య ఉద్దేశ్యాలుగా సూచించింది కేంద్రం.



- అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే రేషన్
- రేషన్ ప్రయోజనాలు పొందాలంటే KYC తప్పనిసరి
- గడువులోగా చేయకపోతే రేషన్ నిలిపివేత ఖాయం
- e-KYCకి చివరి తేదీ జూన్ 30
- కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ ఆదేశాలు



## ఎస్ఎస్‌సీ దరఖాస్తులకు సులభమైన మార్గం

ఈ మేరకు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ప్రకటన

దీని కోసం సరికొత్త యాప్ ఆవిష్కరణ

ఇక ఇంటర్నెట్ సెంటర్స్, ఏజెంట్స్‌తో పని ఉండదు

.. వివరాలు 2లో

## రాజన్న కోడెలపై రాజకీయమొద్దు

- 10 ఏండ్లలో వేములవాడ టెంపుల్‌కు ఏం చేశారు..?
- ప్రశ్నించిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- కేసీఆర్ ఇచ్చిన హామీల్లో పైసా కూడా ఇవ్వలేదు
- నిధులు కేటాయించకపోవడం వల్లనే కోడెలకు ఈ దుస్థితి
- గత ప్రభుత్వంపై మంత్రి సురేఖ ఆగ్రహం వ్యక్తం



హైదరాబాద్, జూన్ 06 (తీన్మార్ న్యూస్): రాజన్న కోడెలపై రాజకీయమొద్దని గడిచిన 10 ఏండ్లలో వేములవాడ టెంపుల్‌కు ఏం చేశారో చెప్పగలరా? అని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వేములవాడ టెంపుల్‌కి కేసీఆర్ ఇచ్చిన హామీల్లో ఒక్క పైసా కూడా ఇవ్వలేదని ఆమె నిలదీశారు. హామీ ఇచ్చిన

మిగతా 2 లో

## పట్టణాల్లో పేదలకు ఉన్నచోటే G+ ఇళ్ళు నిర్మిస్తాం



పట్టణాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లపై స్పెషల్ ఫోకస్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

02

## ఖైరతాబాద్ మహా గణపతికి కర్రపూజ విజయవంతం

71 అడుగుల విశ్వశాంతి గణపతి విగ్రహా ఏర్పాట్లు షురూ

నిర్మాణంలో పాల్గొననున్న 150 మంది కళాకారులు



.. వివరాలు 2లో



## దాశరథి కృష్ణమాచార్యను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోంది

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం

రేపటి తరాలకు ఆయన గురించి తెలిసేలా చర్యలు చేపట్టాలి

దాశరథి జయంతి సందర్భంగా కార్యక్రమాలు నిర్వహించాలి

.. వివరాలు 2లో

## కేబినెట్ నిర్ణయం మేరకు నిధులు విడుదల చేశాను

కాళేశ్వరం కమిషన్ విచారణలో భాగంగా ఈటెల స్పష్టం

చైర్మన్ పీ చంద్రఘోష్ ప్రశ్నలకు సమాధానం ఇచ్చిన ఈటెల



.. వివరాలు 5లో



02

## మెజారిటీ ఎమ్మెల్యేల పనితీరు సంతృప్తికరంగా లేదు

ఎమ్మెల్యేలు, మంత్రులతీరుపై టీపీసీసీ అధ్యక్షుడు వ్యాఖ్యలు

పనితీరును సమీక్షించుకొని సరిదిద్దుకోవాలి

బాధ్యతగా వ్యవహరించాలని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం

## గ్రూప్ 3 అభ్యర్థులకు టీజీపీఎస్సీ కీలక అప్డేట్

జూన్ 18 నుంచి అభ్యర్థులకు సర్టిఫికెట్స్ పరిశీలన

02




## యాదగిరిగుట్ట దేవస్థానాన్ని టీటీడీ తరహాలో తీర్చిదిద్దుతాం

### బోర్డు విద్యా సంస్థలను వర్సిటీ స్థాయికి అభివృద్ధి చేస్తాం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన

యాదాద్రి భువనగిరి, జూన్ 06 (తీన్మార్ న్యూస్): తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టుగానే యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీని, విద్యా సంస్థలను యూనివర్సిటీ స్థాయికి అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో

మిగతా 5 లో



సరికొత్త టెక్నాలజీ అధ్యయన లక్ష్యంగా

## డిప్యూటీ సీఎం భట్టి సందర్శన



.. వివరాలు 5లో



పోలవరం ప్రాజెక్టుపై

## మంత్రి ఉత్తమ్ సంచలన వ్యాఖ్యలు

రెండు రాష్ట్రాల నీటి పంచాయితీపై చిట్ చాట్

బనకచర్లపై అభ్యంతరాలను జనవరిలోనే కేంద్రానికి తెలిపాం

నీటి హక్కుల కోసం పోరాటానికైనా సిద్ధం: ఉత్తమ్

# రేషన్ "కార్డుదారులకు" అలర్ట్

న్యూఢిల్లీ, జూన్ 06 (తీన్మార్ న్యూస్): దేశవ్యాప్తంగా పౌర సరఫరాల వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం కీలకమైన చర్యలు చేపట్టింది. ఈ ప్రయత్నంలో భాగంగా, జాతీయ ఆహార భద్రతా చట్టం (NFSA) కింద ప్రయోజనం పొందుతున్న రేషన్ కార్డుదారులందరూ తమ రేషన్ కార్డు e-KYC ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆదేశించింది. ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి జూన్ 30, 2025ను తుది గడువుగా నిర్ణయించింది. ఈ e-KYC ప్రక్రియను తప్పనిసరి చేయడం వెనుక ప్రధాన ఉద్దేశ్యం, రేషన్ పంపిణీలో జరుగుతున్న అక్రమాలను నిరోధించడం, నకిలీ రేషన్ కార్డులను తొలగించడం, మరియు నిజమైన, అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ప్రభుత్వ సబ్సిడీ ఆహార ధాన్యాలు సక్రమంగా చేరేలా చూడటం. ఇది 'ఒక దేశం - ఒక రేషన్ కార్డు (ONORC) పథకం యొక్క విజయవంతమైన అమలుకు కూడా దోహదపడుతుంది, తద్వారా లబ్ధిదారులు దేశంలోని ఏ ప్రాంతం నుండి అయినా తమ రేషన్ ప్రయోజనాలను పొందే అవకాశం లభిస్తుంది. పౌర సరఫరాల మంత్రిత్వ శాఖ అధికారులు మాట్లాడుతూ, "ఈ e-KYC ప్రక్రియ ద్వారా రేషన్ లబ్ధిదారుల డేటా ఆధార్ వివరాలతో ధృవీకరించబడుతుంది, ఇది పారదర్శకతను గణనీయంగా పెంచుతుంది. గతంలో మార్చి 31, 2025తో ముగిసిన గడువును, సాంకేతిక సమస్యలు మరియు లబ్ధిదారుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని జూన్ 30, 2025 వరకు పొడిగించడం జరిగింది. ఈ పొడిగింపును సద్వినియోగం చేసుకొని, అర్హులైన లబ్ధిదారులందరూ తప్పనిసరిగా తమ e-KYC ప్రక్రియను పూర్తి చేసుకోవాలి." అని తెలిపారు. లబ్ధిదారులు తమ సమీపంలోని రేషన్ దుకాణాలకు వెళ్లి, ePoS పరికరాల ద్వారా తమ వేలిముద్రలను ఉపయోగించి e-KYC పూర్తి చేసుకోవచ్చు. ఈ ప్రక్రియ పూర్తిగా ఉచితం మరియు దీనికి ఆధార్ కార్డు తప్పనిసరి. ఏదేని రేషన్ డీలర్ లేదా మధ్యవర్తి డబ్బు డిమాండ్ చేస్తే, వెంటనే పౌర సరఫరాల శాఖ హెల్ప్‌లైన్‌కు లేదా స్థానిక అధికారులకు ఫిర్యాదు చేయాలని మంత్రిత్వ శాఖ సూచించింది. ఈ గడువులోగా e-KYC పూర్తి చేయని రేషన్ కార్డులు నిలిపివేయబడతాయని, తద్వారా లబ్ధిదారులు తమ రేషన్ ప్రయోజనాలను కోల్పోతారని ప్రభుత్వం స్పష్టం చేసింది. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఈ ప్రక్రియను వేగవంతం చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కేంద్రం విజ్ఞప్తి చేసింది. రేషన్ పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రజల సహకారం చాలా అవసరమని మంత్రిత్వ శాఖ పునరుద్ఘాటించింది.



**e-KYC ఆవశ్యకత ముఖ్య ఉద్దేశ్యాలు**

అక్రమాల నిర్మూలన: నకిలీ రేషన్ కార్డులను తొలగించడం, అర్హత లేని వ్యక్తులు రేషన్ ప్రయోజనాలను పొందకుండా నిరోధించడం.

నిజమైన లబ్ధిదారులకు ప్రయోజనం: నిజమైన మరియు అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ప్రభుత్వ సబ్సిడీ రేషన్ సక్రమంగా చేరేలా చూడటం. ఒక దేశం-ఒక రేషన్ కార్డు పథకం అమలు: e-KYC ప్రక్రియ ONORC పథకం విజయవంతమైన అమలుకు కీలకమైనది. దీని ద్వారా లబ్ధిదారులు దేశంలో ఎక్కడి నుండైనా తమ రేషన్‌ను పొందే అవకాశం ఉంటుంది.




డేటా ధృవీకరణ: రేషన్ కార్డుదారుల వివరాలను ఆధార్ డేటాతో సరిపోల్చడం ద్వారా ఖచ్చితత్వాన్ని నిర్ధారించడం.

e-KYC ప్రక్రియ ఎలా పూర్తి చేయాలి

లబ్ధిదారులు తమ e-KYC ప్రక్రియను పూర్తి చేయడానికి ఈ క్రింది మార్గాలను ఉపయోగించుకోవచ్చు.

రేషన్ దుకాణం వద్ద (ePoS ద్వారా): మీ సమీపంలోని రేషన్ దుకాణానికి వెళ్లి, అక్కడ అందుబాటులో ఉండే ePoS (ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్) పరికరం ద్వారా మీ ఆధార్ నంబర్, వేలిముద్ర లేదా ఐరిస్ స్కాన్ ఉపయోగించి e-KYC పూర్తి చేయవచ్చు.

ఆన్‌లైన్ పోర్టల్స్/మొబైల్ యాప్‌లు (అందుబాటులో ఉంటే): కొన్ని రాష్ట్రాల్లో పౌర సరఫరాల శాఖ వెబ్‌సైట్లు లేదా మొబైల్ యాప్‌ల ద్వారా కూడా e-KYC చేసుకునే సౌకర్యం అందుబాటులో ఉంది. లబ్ధిదారులు తమ రాష్ట్రానికి సంబంధించిన అధికారిక పోర్టల్‌ను సందర్శించి వివరాలను తెలుసుకోవచ్చు.

**ముఖ్య గమనికలు:**

రేషన్ కార్డులో నమోదైన ప్రతి సభ్యుడు, వయస్సుతో సంబంధం లేకుండా, e-KYC పూర్తి చేయాలి. చిన్న పిల్లలకు కూడా ఆధార్ కార్డు ఉంటే, వారికి కూడా చేయించాలి. అయితే, కొన్ని రాష్ట్రాలు 5 సంవత్సరాల లోపు పిల్లలకు లేదా 80 ఏళ్లు పైబడిన వృద్ధులకు మినహాయింపులు ఇస్తున్నాయి. దీనిపై మీ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ నుండి నిర్దిష్ట సమాచారం పొందడం మంచిది.

e-KYC ప్రక్రియ పూర్తి చేయని వారి రేషన్ కార్డులు గడువు తర్వాత రద్దు అయ్యే అవకాశం ఉంది, తద్వారా వారు రేషన్ ప్రయోజనాలను కోల్పోతారు.

ఈ సేవ ఉచితం. ఎవరైనా డబ్బు అడిగితే తక్షణమే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలి. ఈ మేరకు భారత ప్రభుత్వం

వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ ప్రకటన విడుదల చేసింది.

# దాశరథి కృష్ణమాచార్యను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోంది



నిజామాబాద్, జూన్ 06 (తీన్మార్ న్యూస్): నా తెలంగాణ కోటి రతనాల వీణ అని ఎలుగెత్తి చాటిన తెలంగాణ మట్టిలో పుట్టిన మాణిక్యం, స్వాతంత్ర సమర యోధుడు దాశరథి కృష్ణమాచార్యను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లాలో పర్యటించిన కవిత నిజామాబాద్ నగరంలోని దాశరథిని నిర్బంధించిన ఖిల్లా రామాలయాన్ని ఆమె సందర్శించారు. అనంతరం ఆమె అక్కడే మీడియాతో మాట్లాడారు. దాశరథి జయంతి సందర్భంగా ఆయన గొప్పతనాన్ని రేపటి తరాలకు తెలిసేలా కార్యక్రమాలు నిర్వహించాలని తాను పలు సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరానన్నారు. దాశరథి జయంతి దగ్గర పడుతున్నా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ స్పందించడం లేదని, ప్రభుత్వం తీరు దున్నపోతు మీద వాన పడ్డట్టుగా ఉందన్నారు.

**జూలై 22 న దాశరథి శత జయంతి**

దాశరథి శత జయంతి జూలై 22న ఉందని కవిత అన్నారు. శుక్రవారం నుంచి ఆయన జయంతి రోజు వరకైనా ఉత్సవాలు నిర్వహించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దాశరథి స్ఫూర్తిని ప్రతిబింబించేలా కార్యక్రమాలకు రూపకల్పన చేయాలన్నారు. దాశరథి శత జయంతి ఉత్సవాల పై ప్రభుత్వం ఎలాంటి కార్యాచరణ ప్రకటిస్తుందో జూలై మొదటి వారం వరకు వేచి చూస్తామన్నారు. ఒకవేళ అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే జూలై 21, 22 తేదీల్లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దాశరథి శత జయంతి వేడుకలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలోని ప్రముఖ కవులు, రచయితలు, ఉద్యమకారులను పిలిచి పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. శత జయంతి సందర్భంగా దాశరథిని ప్రభుత్వం గౌరవిస్తేనే బాగుంటుందన్నారు. మరోసారి ఇదే డిమాండ్ ను తాము ప్రభుత్వం ముందు ఉంచుతున్నామన్నారు. దాశరథి శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించకుండా చరిత్ర హీనులుగా మిగల వద్దని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నానని కవిత అన్నారు.

**వడ్ల కొనుగోళ్లు ఎందుకు పూర్తి చేయలేదు**

ఎప్పుడో పూర్తి కావాల్సిన ధాన్యం కొనుగోళ్లు వర్షాకాలం ప్రారంభమవుతూ ఇప్పటికీ వడ్ల కొనుగోళ్లు పూర్తి చేయలేదని కవిత అన్నారు. రైతుల అవస్థలను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రేషన్ షాపుల్లో బియ్యం కోసం ప్రజలు గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడుతున్నారని ఆమె తెలిపారు. ఈ ప్రభుత్వం అనేక వాగ్దానాలిచ్చి వాటిని విస్మరించిందని కవిత అన్నారు. ప్రభుత్వ పనితీరుపై ఈ ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీసే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. రేషన్ షాపుల్లో పేదలు పడుతోన్న ఇబ్బందులను తీర్చాలని కవిత రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**నిజాం అకృత్యాలను ఎండగట్టిన దాశరథి**

నిజాం రాజ్యంలో జరుగుతున్న అకృత్యాలను ఎండగడుతూ తెలంగాణ విముక్తి కోసం పోరాడటమే కాకుండా, తన కలం ద్వారా దాశరథి ప్రజలను జాగృతం చేశారని కవిత అన్నారు. వట్టికోట ఆళ్వార్ స్వామి, దాశరథిని ఇందూరు ఖిల్లా జైలులోని ఒకే బరాక్ లో బంధిస్తే నా తెలంగాణ కోటి రతనాల వీణ అని దాశరథి ఇదే ఖిల్లా రామాలయం జైలు నుంచి నినదించారని కవిత ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆ రోజు ఉద్యమ ఆకాంక్షను రగిల్చిన ఈ ప్రాంతాన్ని భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా తీర్చిదిద్దడానికి ఆ రోజు కేసీఆర్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ఎమ్మెల్సీ గా తన నిధులు రూ.40 లక్షలు వెచ్చించి అభివృద్ధి పనులు చేశామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాశరథి శత జయంతిని గొప్పగా నిర్వహించాలని పలుమార్లు కోరానన్నారు.

**దాశరథి తెలంగాణ వారసత్వ సంపద**

దాశరథిని తెలంగాణ వారసత్వ సంపదగా కవిత అభివర్ణించారు. ఆయన పోరాట పటిమను, రచనలను గుర్తు చేసుకోవాలని శాసన మండలిలో పదే పదే చెప్పినా ఈ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. దున్నపోతు మీద వానపడ్డట్టుగా ఈ ప్రభుత్వం తీరున్నదన్నారు. బిరుదురాజు రామరాజు శత జయంతిని కూడా ఈ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. దాశరథితో నిజామాబాద్ జిల్లాకు ప్రత్యేక అనుబంధం ఉందని ఆమె అన్నారు. ఆయనను విస్మరిస్తున్న ఈ ప్రభుత్వం తీరు తనను తీవ్రంగా కలచి వేస్తోందన్నారు.


# రాజన్న కోడెలపై రాజకీయమొద్దు

మొదటి పేజీ తరువాయి



నిధులు కేటాయించకపోవడం వల్లనే వేములవాడలో రాజన్న కోడెలకు ఈ దుస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేటి ఈ కోడెల దుస్థితికి పాపం కేసీఆర్ పాలనదేనని అన్నారు. అయితే, కోడెల ఘటన జరిగిన వెంటనే తమ ప్రభుత్వం స్పందించిందని అన్నారు. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకొని ముందుకు వెళుతున్నట్టు చెప్పారు. అయినా, ప్రతిపక్ష పార్టీలు ఈ విషయంలో బురద రాజకీయం చేయడం సరికాదన్నారు. శుక్రవారం ఈ మేరకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. తమ హయాంలో సక్సెస్ ఫుల్‌గా సరస్వతీ పుష్కరాలు నిర్వహించామన్నారు. పుష్కరాలకు 30 లక్షల మంది భక్తులు వచ్చినా ఎక్కడా చిన్న ఇబ్బంది జరగకుండా నిర్వహించామన్నారు. ఇక భద్రకాళి టెంపుల్ విస్తరణ పనులు కోట్లాది రూపాయలతో చేపట్టామన్నారు. యాదగిరిగుట్ట మీద కేసీఆర్ బొమ్మలను చెక్కించుకున్న వాళ్ళకి అసలు దేవుళ్ళ విషయంలో మాట్లాడే అర్హత ఉందా? అని సురేఖ ప్రశ్నించారు. యాదగిరిగుట్టకి తాము రూ. 63 కేజీల బంగారంతో గోపురం తాపడం చేయించామన్నారు. సామూహిక కోటి దీపోత్సవం, పలు నదీ హారతి కార్యక్రమాలు, కాళేశ్వరం, యాదగిరిగుట్టలకు మహా కుంభాభిషేకం చేశామన్నారు. అసలు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ కార్యక్రమాలు ఏనాడైనా చేశారా? దేవాదాయ శాఖలో డెవలప్మెంట్ యాక్టివిటీ జరిగిందా అంటూ నిలదీశారు. కాగా, ఇటీవల కాలంలో మన రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై బీఆర్ఎస్ నాయకుల మాటలు, స్పందనలు చూస్తే చాలా హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. అవి చూస్తే తనకు ఒకటే గుర్తుకు వస్తుందని అన్నారు. "పాము శివుడిపై ఒట్టేసిందట ఇంకెవరిని కాటు వేసి చంపనని ఒక రాబంధు మాట ఇచ్చిందట ఇంకెప్పుడూ చచ్చిన పశువులను పీక్కు తిననని ఒక పులి పశ్చాత్తాపం ప్రకటించిదట, తోటి జంతువులను సంహరించనని ఈ కట్టుకథలు కల్వకుంట్ల కుట్రలను మన తెలంగాణ రాష్ట్ర ప్రజలు వినాలా? విని నమ్మాలా? అంటూ మంత్రి సురేఖ ప్రశ్నించారు. గత పదేండ్ల పాటు రాష్ట్ర సంపదను ఇష్టారీతిన దోచుకున్న కల్వకుంట్ల దండుపాళ్యం బ్యాచ్ నేడు కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుంటే విషపురుగులై, విషసర్పాలై, రాబంధులై ఉద్వేగం పేరుతో మనల్ని ఉన్మాదులను చేసే కుట్రకు పాల్పడుతుండటం బాధాకరమన్నారు. కేసీఆర్ కుటుంబంలో అంతర్గత గొడవలతో బీఆర్ఎస్ నాయకులకు ఏం మాట్లాడాలో ఏ విధంగా స్పందించాలో అర్థం కావడం లేదన్నారు. వేములవాడలో గోశాలకు ఈ దుస్థితికి రావడానికి కారణం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమే కదా అని బీఆర్ఎస్ నేతలు ఆత్మ సమీక్ష చేసుకోవాలన్నారు. వేములవాడ రాజన్న దగ్గర మొక్కులు మొక్కి రూ.100 కోట్లు ఇస్తానని దేవుడిని మోసం చేసిన ఘనత కేసీఆర్, కేటీఆర్‌ది కాదా? అని ఆమె ప్రశ్నించారు. అప్పుడు కేసీఆర్ హామీ ఇచ్చినట్లు వేములవాడకు వంద కోట్లు ఖర్చు పెడితే గోశాల కూడా బాగుపడేది కదా సురేఖ చెప్పుకొచ్చారు. కోడెల మొక్కులు, కోడెలు సమర్పించుకోవటం భక్తుల నమ్మకం, విశ్వాసాలకు సంబంధించిందన్నారు. వాటిని కూడా రాజకీయం చేయటం బీఆర్ఎస్ పార్టీ నీచ రాజకీయానికి, ఆ పార్టీ నాయకుల నీచ మనస్తత్వానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. కేసీఆర్ పదేండ్ల అరిష్టపు పాలన ఇప్పటికీ వేములవాడను వెంటాడుతోందన్నారు. ఆ పాపం బీఆర్ఎస్ పార్టీని కూడా వెంటాడుతుందని అందుకే ఆ పార్టీలో లుకలుకలు తెరపైకి వస్తున్నాయన్నారు. తమ నాయకు రేవంత్ రెడ్డి అన్న సీఎం అయ్యాక వేములవాడకు మాస్టర్ ప్లాన్ ఆమోదించుకున్నామని, వేములవాడ అభివృద్ధికి నిధులు ఇచ్చామన్నారు. రాజన్న టెంపుల్ విస్తరించేందుకు వేగంగా చర్యలు చేపట్టామని గుర్తు చేశారు. ఒక్కో నెలలో భక్తులు ఎక్కువ సంఖ్యలో కోడెలను సమర్పిస్తారని, ఇది అక్కడ అందరికీ తెలిసిందేనని, కొన్నిసార్లు అనారోగ్యంతో ఉన్న కోడెలను భక్తులు ఆలయం వద్ద వదిలేసి వెళుతారని వాటిని కూడా సంరక్షించిన బాధ్యత ఆలయంపై ఉంటుందని అన్నారు. ఆ క్రమంలో జరిగిన పరిణామాలపై రాద్ధాంతం, రాజకీయం చేయడం శోచనీయమని మంత్రి పేర్కొన్నారు. గోశాలలో కోడెలకు స్థలం చాలని పరిస్థితి వచ్చిందని మంత్రి గుర్తు చేశారు. కోడెలు జబ్బు పడ్డప్పుడు, వాటి సంరక్షణకు 12 మందితో పశువైద్య అధికారుల బృందాన్ని తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ప్రతి రోజూ సరిపడేంత పచ్చి గడ్డి అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గోవులను కాపాడాలని, గోశాలలను అభివృద్ధి చేయాలని తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని గుర్తు చేశారు. గత పదేండ్లలో ఎప్పుడైనా బీఆర్ఎస్ ప్రభుత్వం గోశాల మీద సమావేశం పెట్టిందో లేదో ఫాంహౌసులో పడుకున్న కేసీఆర్ వచ్చి సమాధానం చెప్పాలని నిలదీశారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ సమీపంలో ఎన్కేపల్లిలో గోశాల ఏర్పాటు చేయాలని ఇటీవలే అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు కూడా జారీ చేశారన్నారు. వేములవాడలో కూడా సువిశాలమైన గోశాల ఏర్పాటు చేద్దామని, అందుకు అవసరమైన స్థలాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి తమకు సూచించారన్నారు. తమ అధికారులు, తామంతా అదే పని మీద ఉన్నారన్నారు. తమ ప్రజా ప్రభుత్వాన్ని నిందించే ముందు బీఆర్ఎస్ పదేండ్ల దుర్మార్గాన్ని, దయ్యాల పాలనపై ఆత్మ విమర్శ చేసుకోవాలని భక్తుల విశ్వాసాలు, దేవుళ్లపై రాజకీయ కుట్రలు మానుకోవాలన్నారు. ఎములాడ రాజన్న విషయంలో గానీ కోడెల విషయంలో గానీ తమ ప్రభుత్వం వెంటనే స్పందించిందన్నారు. ఘటనపై స్థానిక కలెక్టర్ సందీప్ కుమార్ ఝూను వెంటనే ఘటనాస్థలికి వెళ్ళి పరిశీలించేందుకు ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు. తీసుకోవాల్సిన చర్యల నిమిత్తం ప్రభుత్వానికి ఆయన నివేదించగా తాము కోడెల రక్షణకి చర్యలు సైతం తీసుకున్నామన్నారు.

# గ్రూప్ 3 అభ్యర్థులకు టీజీపీఎస్సీ కీలక అప్డేట్




హైదరాబాద్, జూన్ 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ గ్రూప్ 3 అభ్యర్థులకు టీజీపీఎస్సీ కీలక అప్డేట్ ప్రకటించింది. జూన్ 18 నుంచి గ్రూప్ 3 అభ్యర్థులకు సర్టిఫికెట్స్ పరిశీలన జరపనున్నట్టు పేర్కొంది. రాష్ట్రంలో 1,388 గ్రూప్ 3 ఉద్యోగాల భర్తీలో భాగంగా నవంబర్ 17, 18న పరీక్ష జరిగింది. వీటి జనరల్ ర్యాంకింగ్ లిస్టును ఇటీవలే కమిషన్ విడుదల చేసింది. ఉత్తీర్ణులైన అభ్యర్థులకు జూన్ 18 నుంచి జూలై 8 వరకు సర్టిఫికెట్ల పరిశీలన జరపనుంది. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో ఆయా తేదీల్లో హాజరు కాలేని అభ్యర్థుల కోసం జూలై 9 రిజర్వ్ డేగా ఉంటుందని కమిషన్ వెల్లడించింది. హైదరాబాద్‌లోని సురవరం ప్రతాప్ రెడ్డి యూనివర్సిటీ బిల్డింగ్‌లో జరగనుంది. ఈ పరిశీలన రెండు సెషన్లలో ఉదయం 10:30 నుంచి 1:30 వరకు, మధ్యాహ్నం 2:00 నుంచి 5:30 వరకు నిర్వహించబడుతుంది. అభ్యర్థులు తమ ఒరిజినల్ డాక్యుమెంట్లతో పాటు ఒక సెట్ సెల్ఫ్-అటెస్టెడ్ ఫోటోకాపీలు, రెండు సెట్ల అటెస్టేషన్ ఫారమ్‌లు, చెక్‌లిస్ట్‌ను తప్పనిసరిగా తీసుకురావాలి. జూన్ 17 నుంచి జూలై 9 వరకు అభ్యర్థులు వెబ్ ఆప్షన్స్‌ను ఎంచుకోవాల్సి ఉంటుంది. మిగిలిన వివరాల కోసం అభ్యర్థులు టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ %ంజూం౬.స్త్రశీజ.ఱఅ% ను సందర్శించాలని కోరింది.

# పట్టణాల్లో పేదలకు ఉన్నచోటే G+ ఇళ్ళు నిర్మిస్తాం

తెలంగాణ బ్యూరో, జూన్ 06 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ఎన్నికల హామీల్లో కీలకమైనది ఇందిరమ్మ ఇండ్లు. లబ్దిదారుల ఎంపికలు పూర్తయ్యి శరవేగంగా ఇళ్ల నిర్మాణాలు కూడా జరుగుతున్నాయి. అయితే పట్టణాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లపై స్పెషల్ ఫోకస్ చేసింది. హైదరాబాద్, కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, నల్గొండ, మహబూబ్ నగర్ పట్టణాల్లో పేదలు ఉన్నచోటే వారికి G+ ఇళ్ళు నిర్మిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని నాలుగు ఐటీడీఏ ప్రాంతాల్లోని చెంచు, కోలామ్, తోటి, కొందరెడ్లకు 13,266 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించామని తెలిపారు. మరో 16 షెడ్యూల్డ్ ట్రైబల్ నియోజక వర్గాలకు 8,750 ఇళ్ళు మంజూరు చేశామని అన్నారు. ఈ లబ్దిదారుల ఇళ్ళ నిర్మాణాలు తక్షణమే చేపట్టి శరవేగంగా పూర్తయ్యేలా చూడాలని అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశాలు జారీ చేశారు.

# కేటీఆర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ

తెలంగాణ బ్యూరో, జూన్ 06 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు బిగ్ షాక్ తగిలింది. శుక్రవారం సుప్రీంకోర్టు ఆయనకు నోటీసులు జారీ చేసింది. గతంలో సీఎం రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ అవినీతి ఆరోపణలు చేశారు. సీఎం రేవంత్ రూ.25 వేల కోట్లు కమీషన్ తీసుకున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. కాగా, ఈ వ్యవహారంలో అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ పీఎస్‌లో ఆత్రం సుగుణ పరువునష్టం కింద కేటీఆర్‌పై కేసు నమోదు చేశారు. కాగా తనపై నమోదైన కేసులను క్వాష్ చేయాల్సిందిగా ఆయన హైకోర్టులో పిటిషన్ వేయగా తీర్పు కేటీఆర్‌కు అనుకూలంగా ఇచ్చింది న్యాయస్థానం. అయితే ఈ తీర్పును సవాల్ చేస్తూ సుగుణ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా వివరణ ఇవ్వాలంటూ కేటీఆర్‌కు శుక్రవారం దేశంలోని అత్యున్నత ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.

# ఎస్ఎస్‌సీ దరఖాస్తులకు సులభమైన మార్గం

న్యూ ఢిల్లీ, జూన్ 06 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ అభ్యర్థులకు గుడ్ న్యూస్ వచ్చింది. స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహించే ఉద్యోగ పరీక్షలకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి సులభమైన మార్గాన్ని ఎస్ఎస్‌సీ బోర్డు తీసుకొచ్చింది. ఈ క్రమంలో ఎస్ఎస్సి నిర్వహించే పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులు ఇక పై తమ మొబైల్‌లోనే సులభంగా దరఖాస్తు చేసుకోవచ్చు. దీని కోసం సరికొత్త యాప్‌ను బోర్డు అందుబాటులోకి తీసుకొచ్చింది. బోర్డు నిర్వహించే అన్ని పరీక్షలకు అప్‌గ్రేడ్ చేసిన mySSC యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ఎస్ఎస్సి చైర్మన్ ఎస్.గోపాలకృష్ణన్ స్పష్టం చేశారు. ఇక నుంచి ఇంటర్నెట్ సెంటర్స్, ఏజెంట్స్‌ను ఆశ్రయించాల్సిన అవసరం ఉండదన్నారు. యాప్‌లోనే ఆధార్, ఫేస్‌అథెంటికేషన్ పూర్తి వివరాలు చేసుకోవచ్చని పేర్కొన్నారు. దీంతో అభ్యర్థులు ఇంటర్నెట్ సెంటర్ల వద్ద గంటల తరబడి వేచి చూడాల్సిన అవసరం ఉండదు. సమయం కూడా ఆదా అవుతుంది అని చెప్పారు.

# ఖైరతాబాద్ మహా గణపతికి కర్రపూజ విజయవంతం

హైదరాబాద్, జూన్ 06 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ మహా గణపతికి శుక్రవారం కర్రపూజ జరిగింది. 71వ గణేష్ ఉత్సవాల కోసం కర్రపూజతో ఉత్సవ ఏర్పాట్లను మొదలు పెట్టారు నిర్వాహకులు. కాగా ఈ ఏడాది 71 అడుగుల ఎత్తైన విశ్వశాంతి మహాశక్తి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు సంబబంధించిన పోస్టర్ ను నగర మేయర్ విజయలక్ష్మి ఆవిష్కరించారు. చెన్నైకి చెందిన శిల్పి చిన్నస్వామి రాజేంద్రన్ నేతృత్వంలో తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ నుంచి 150 మంది కళాకారులు ఈ నిర్మాణంలో పాల్గొంటున్నారు. ఈ విగ్రహం విశ్వశాంతిని ప్రతిబింబిస్తూ అయోధ్య రామ్‌లల్లా విగ్రహం, శివపార్వతి, శ్రీనివాసుల కల్యాణ మండపం వంటి అదనపు ఆకర్షణలతో రూపొందుతోంది. ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు ఎస్. శంకరయ్య స్థాపించిన ఈ ఉత్సవం ప్రస్తుతం ఆయన వారసుడు సింగరి రాజ్‌కుమార్ నేతృత్వంలో జరుగుతోంది. ఆగస్టు 26న ప్రారంభమై 11 రోజుల పాటు కొనసాగే ఈ ఉత్సవం సెప్టెంబర్ 5న హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనంతో ముగియనుంది. రోజూ ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం, ప్రత్యేక పూజలు, ఆరతులు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. నిమజ్జన ఊరేగింపు ఖైరతాబాద్ నుంచి ఎన్టీఆర్ మార్గ్ మీదుగా హుస్సేన్‌సాగర్ వరకు లక్షల మంది భక్తుల మధ్య జరిగి, సాగర్లో నిమజ్జనం అవడంతో ఉత్సవం ముగుస్తుంది.

# పోలవరం ప్రాజెక్టుపై మంత్రి ఉత్తమ్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, జూన్ 06 (తీన్మార్ న్యూస్): పోలవరం -బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండు రాష్ట్రాల నీటి పంచాయితీపై చిట్ చాట్ నిర్వహించిన ఆయన బనకచర్లపై తమ అభ్యంతరాలను జనవరిలోనే కేంద్రానికి లేఖ రాసినట్టు వెల్లడించారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. విభజన చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ అనుసరించడంలేదన్నారు. జీఆర్ఎంబీ నుంచి టెక్నికల్ అనుమతులు తీసుకోకుండానే బనకచర్లను చేపడుతున్నారని ఆరోపించారు. ప్రాజెక్టుకు సంబంధించి డీపీఆర్ కూడా ఇవ్వలేదని మంత్రి ఉత్తమ్ వ్యాఖ్యానించారు. ఈనెల 28న సీఆర్ పాటిల్ స్పందించి లేఖ రాశారని, గోదావరి, బనకచర్ల ప్రాజెక్టును పరిశీలిస్తామని చెప్పారని ఉత్తమ్ గుర్తు చేశారు. చట్ట వ్యతిరేకంగా కేంద్రం అనుమతులివ్వదని తాను భావిస్తున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ హాయంలోనే కృష్ణానదిపై మోసం జరిగిందన్నారు. నీటి హక్కుల కోసం ఎలాంటి పోరాటానికైనా తాము సిద్ధంగా ఉన్నామని ఉత్తమ్ పేర్కొన్నారు.

# మెజారిటీ ఎమ్మెల్యేల పనితీరు సంతృప్తికరంగా లేదు



హైదరాబాద్, జూన్ 06 (తీన్మార్ న్యూస్): టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రుల పనితీరుపై కీలక వ్యాఖ్యలు చేశారు. మెజారిటీ ఎమ్మెల్యేల పనితీరు సంతృప్తికరంగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. తమ పనితీరును సమీక్షించుకొని సరిదిద్దుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో ఎక్కువ సమయం గడిపి, ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈనెలలోనే టీపీసీసీ కార్యవర్గ విస్తరణ, మంత్రివర్గ విస్తరణ పూర్తయ్యే అవకాశం ఉందని దీనికి సంబంధించి చర్చలు ఢిల్లీలో ఏఐసీసీ అధిష్ఠానంతో జరిగాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజలకు అందుతున్నాయని, తెలంగాణలో జరిగిన కులగణన దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. అయితే, పార్టీ బలోపేతం కోసం ఎమ్మెల్యేలు, మంత్రులు సమన్వయంతో పనిచేయాలని, బూత్ స్థాయి నుంచి పార్టీని బలపరచాలని ఆయన ఉద్ఘాటించారు. కాంగ్రెస్‌లో పాత నాయకులు, బీఆర్ఎస్ నుంచి వచ్చిన కొత్త ఎమ్మెల్యేల మధ్య సమన్వయం కోసం ప్రయత్నిస్తున్నామని, కొన్ని నియోజకవర్గాల్లో సమస్యలున్నా వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. తెలంగాణ మంత్రివర్గంలో 18 మంది సభ్యులకు అవకాశం ఉండగా, ప్రస్తుతం 12 మంది మాత్రమే ఉన్నారు, మిగిలిన ఆరు ఖాళీలను భర్తీ చేయడానికి ఏఐసీసీతో చర్చలు జరుగుతున్నాయని, ఈ విస్తరణలో కుల, ప్రాంతీయ సమతుల్యతను పాటిస్తామని మహేష్ గౌడ్ తెలిపారు. టీపీసీసీ కార్యవర్గ విస్తరణలో బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేసే ప్రక్రియ ఈ నెలలో పూర్తయ్యే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్‌లో ఐక్యతను కాపాడటం, స్థానిక ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేయడం, 2028 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావడమే తన లక్ష్యమని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. బీఆర్ఎస్, బీజేపీలను ఎదుర్కొనేందుకు పార్టీ క్యాడర్‌ను సన్నద్ధం చేస్తామని, రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలనే ఆకాంక్షతో పనిచేస్తామని ఆయన ఉద్ఘాటించారు.

# రెవెన్యూ సదస్సులను పరిశీలించిన అదనపు కలెక్టర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జూన్ 06 (తీన్మార్ న్యూస్): భూ సమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి మండలం ఎస్ ఎం కొత్తపల్లి, చిట్యాల మండలం దూతపల్లి గ్రామాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్జీదారుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్లైన్, రిజిష్టర్ లో నమోదు చేస్తున్నారా.. అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులను రిజిష్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్‌డెస్క్ లను, రిజిష్టర్లను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. జూన్ 20వ తేదీ వరకు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామని, భూ సమస్యలున్న ప్రజలు ఈ సదస్సులకు హాజరై దరఖాస్తులు సమర్పించాలని ఆయన సూచించారు. సదస్సులలో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారుల సమస్య పరిష్కారంలో కార్యాలయాల చుట్టూ త్రిప్పుకోవద్దని, సదస్సులకు ఆర్జీలు అందించేందుకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని సూచించారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరపాల్సి ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా చూడాలన్నారు. అర్హులైన వారికి పూర్తి న్యాయం జరిగేలా సానుకూల దృక్పథంతో పని చేయాలని సూచించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భూపాలపల్లి, చిట్యాల తహసీల్దార్లు శ్రీనివాసులు, ఇమాం పాషా, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ..

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి క్యాబినెట్‌కు**

**మంత్రి సీతక్క గారికి ప్రత్యేక ధన్యవాదాలు**

**ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అహ్మద్ పాషా మహమ్మద్**



ములుగు, జూన్ 06 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా ఇంచర్లలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం 12 ఎకరాలు కేటాయిస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అహ్మద్ పాషా మహమ్మద్ గారు హర్షం వ్యక్తం చేశారు. ములుగు జిల్లా పరిసర ప్రాంతాల్లో ఆయిల్ ఫామ్ సాగు తో పాటు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. వెనకబడ్డ జిల్లా ములుగు పారిశ్రామికీకరణకు క్యాబినెట్ నిర్ణయంతో ముందడుగు పడిందని వెల్లడించారు. ములుగు జిల్లా అభివృద్ధి కి పూర్తి సహకారం అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గారికి, మంత్రి సీతక్క గారికి క్యాబినెట్ సహచరులందరికి ములుగు జిల్లా ప్రజల పక్షాన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అహ్మద్ పాషా మహమ్మద్ ప్రతినిధి గారు ధన్యవాదాలు తెలిపారు.

# బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జూన్ 06 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో ప్రేమ, సౌభ్రాతుత్వంతో ఎలాంటి విభేదాలు లేకుండా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. అన్ని మతాలను గౌరవించే భారతదేశ సంస్కృతిలో బక్రీద్ పండుగ విశేష స్థానం కలిగి ఉందని ఆయన అన్నారు. ఈ పండుగను శాంతియుతంగా, స్నేహపూర్వక వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో కూడిన సుఖసంతోషాలు నిండిన జీవితం గడపాలని ఆయన ఆకాంక్షించారు.

# ఉద్యాన పంటల, రాయితీ పథకాలపై అవగాహన సదస్సు





ములుగు, జూన్ 06 (తీన్మార్ న్యూస్): శుక్రవారం రోజున అంకన్న గూడెం గ్రామం ములుగు మండలంలో జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల ఉద్యాన పంటల సాగు మరియు రాయితీ పథకాలపై గ్రామ రైతులకు అవగాహన సదస్సు కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఉద్యాన అధికారి డి.సంజీవరావు మాట్లాడుతూ రైతులు వివిధ రకాల పండ్లు కూరగాయలు పంటలు సాగుచేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అదేవిధంగా వివిధ పంటల సాగు విధానం చీడ పీడల యాజమాన్యం గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. అదేవిధంగా రైతులు ఇందిర సౌర గిరి జలవికాస పథకము క్రింద ఆయిల్ ఫామ్ మరియు వివిధ రకాల పండ్ల తోటలు రాయితీపై సాగు చేయొచ్చు అని వివరించారు. ఆయిల్ ఫామ్ సాగు రైతులకు లాభదాయకంగా ఉంటుందని వివరించారు. అదేవిధంగా %వీ×ణఎ% (సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్)లో భాగంగా రైతులు రాయితీపై వివిధ రకాల పండ్ల తోటలు కూరగాయలు సాగు చేసుకోవచ్చని వివరించారు. 50% రాయితీపై మల్చింగ్ రాయితీ ఉంటుందని మరియు పందిరి కూరగాయల సాగు కూడా చేసుకోవచ్చని వివరించారు అదే విధంగా ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు ఎకరానికి 1140/- మొక్కకు 20 రూపాయల చొప్పున కడితే రైతులకు ఎకరానికి 57 ముక్కలు ఇవ్వడం జరుగుతుంది. నాలుగవ సంవత్సరం వరకు ఎకరానికి 4200 రూ. అంతర పంటల సాగు యాజమాన్యం క్రింద ఇవ్వడం జరుగుతుందని వివరించారు. అలాగే వివిధ రకాల పండ్లు పూలు కూరగాయలు పత్తి సాగు చేసే రైతులకు బిందు మరియు తుంపర సేద్య పరికరాలు ఇవ్వడం జరుగుతుంది. బిందు సేద్య పరికరాలు చిన్న మరియు సన్నకారు రైతులకు 5 ఎకరాలలోపు రైతులకు 90% రాయితీ 5 ఎకరాల పైన రైతులకు 80% రాయితీ ఎస్సీ /ఎస్టీ రైతులకు 100% రాయితీ అని వివరించారు. రాయితీ పొందదలచిన రైతులు ఉద్యాన అధికారులను సంప్రదించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి డి సంజీవరావు, ములుగు డివిజన్ ఉద్యాన అధికారి శ్రీకాంత్ ఉద్యాన విస్తీర్ణ అధికారి రమేష్ , కే ఎన్ బయో సైన్స్ ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రతినిధులు హేమంత్ రెడ్డి,నవీన్ నాయక్, జగదీష్ నాయక్ ,పరీక్షిత్ డ్రిప్ కంపెనీ ప్రతినిధి దేవేందర్ రెడ్డి, రైతులు వీరయ్య,కనకయ్య,రామయ్య,రమేష్,సాంబాయమ్మ మాణిక్యం, మంగ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిధులు కరువు..?

**దోమలు బెడదకు భయపడుతున్న గర్భిణీస్త్రీలు**

**ఏసీలు ఫ్యాన్లు పనిచేయని వైనం**

**ఇంటి నుంచి ఫ్యాన్లు తెచ్చుకుంటున్న కుటుంబ సభ్యులు**

**ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని ఆస్పత్రి సూపర్డెంట్**

**ఎవరికి చెప్పుకుంటారో**

**చెప్పుకోండిఅంటూ సూపర్డెంట్ సమాధానం**

**ప్రభుత్వ ఏరియా సూపర్డెంట్ పై కఠిన చర్యలు తీసుకోవాలి**

**మండల అధ్యక్షుడు సానికొమ్ము కొమ్ము రమేష్ రెడ్డి**





ములుగు, జూన్ 06 (తీన్మార్ న్యూస్):లి ములుగు జిల్లాలలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో గత కొన్ని రోజుల నుంచి గర్భిణీలు ఉంటున్న గదిలో ఫ్యాన్లు ఏసీలు పనిచేయడం లేదని దోమలు కుడుతున్నాయని గర్భిణీ స్త్రీలు వాపోతున్నారు. మంత్రి సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఇంత నిర్లక్ష్యం ఏమిటని గర్భిణీ స్త్రీల కుటుంబ సభ్యులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు ఉంటున్న వార్డులో ఈరోజు ములుగు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సాని కొమ్ము రమేష్ రెడ్డి ఆసుపత్రిని సందర్శించి సూపర్డెంట్ తో ఫోన్లో మాట్లాడుతుండగా ఆస్పత్రుల్లో నిధులు లేవు. రాజకీయ నాయకులు చెప్పుతే వినాలా.. మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ నిర్లక్ష్యపు సమాధానం ఇస్తూ, అయితే ఏంది ఫ్యాన్లు ఏసీలు పనిచేయవు, మీరు చెప్తే మేము వినాలా అంటూ సమాధానం చెప్పి ఫోన్ కట్ చేశాడని ఆరోపించారు. ఏసీలు పనిచేయకపోవడంతో దోమలు కుడుతున్నాయని గర్భిణీ స్త్రీలు ఇంటి దగ్గర నుండి టేబుల్ ఫ్యాన్ తెచ్చుకుంటున్నామని, ఇంత పెద్ద ఆసుపత్రిలో నిధులు లేకపోవడం దుర్మార్గమైన చర్య అని సానికొమ్ము రమేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, వాంకుడోత్ రాందాస్, పాడియా చంటి, సునావత్ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు జిల్లా, జూన్ 06 (తీన్మార్ న్యూస్): జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రణాళికబద్ధంగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలసి అటవీ, డి ఆర్ డి ఓ, నీటిపారుదల, వ్యవసాయం, హార్టికల్చర్, జిల్లా విద్య, మునిసిపల్ పట్టణ అభివృద్ధి అధికారులు, పోలీసులు, పశుసంవర్ధక, ఆరోగ్యం, వైద్య కుటుంబం, విద్యుత్తు, గిరిజన సంక్షేమం ఐటిడిఏ అధికారులతో వన మహోత్సవం కార్యక్రమ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భావితరాలకు సహజ సిద్ధమైన వాయువు, సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగా ప్రణాళికబద్ధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అటవీ, నీటిపారుదల శాఖల సమన్వయంతో గ్రామీణ ప్రాంతాలలో ఉపాధిహామీ పథకం ద్వారా, పట్టణ ప్రాంతాలలో మున్సిపల్ ద్వారా కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో దానిమ్మ, బొప్పాయి, నిమ్మ వంటి పండ్లు, ఇతర ఉపయోగకరమైన మొక్కలను నాటాలని తెలిపారు. అటవీ శాఖ సమన్వయంతో భూమి రకాన్ని నిర్ధారించి తదనుగుణంగా అవసరమైన మొక్కలను నాటాలని, ప్రహరీగోడ వెంబడి అలంకరణ మొక్కలు, లోతట్టు ప్రాంతాలలో పెరిగే మొక్కలను గుర్తించి నాటాలని తెలిపారు. రోడ్ల వెంట అవెన్యూ ప్లాంటేషన్లో భాగంగా రావి, మర్రి, పూలు, పండ్ల మొక్కలకు ప్రాధాన్యతనిస్తూ భూముల సంబంధిత శాఖల సమన్వయంతో ప్రయోజకరమైన మొక్కలను నాటాలని, అటవీ, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో గ్రామపంచాయతీల వారిగా మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, ప్రతి ఇంటికి 6 మొక్కల చొప్పున పంపిణీ చేసి పరిరక్షించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి సంవత్సరం ఉద్యానవన శాఖకు కేటాయించే లక్ష్యాలకు అనుగుణంగా పొలం గట్లపై ఉద్యానవన మొక్కలు నాటడంపై రైతులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీలో ఉచిత వైద్య శిబిరం

**వర్షాకాలంలో వచ్చేవ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**



మహబూబాబాద్ జిల్లా, జూన్ 06 (తీన్మార్ న్యూస్): వర్షాకాలంలో వచ్చేవ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వైద్య శిబిరానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, అరికట్టాలని, మున్సిపల్ సిబ్బంది అప్రమంతంగా ఉండాలని, డ్రైనేజీ నీరు నిలవకుండా చూడాలని, మెప్మా సిబ్బందిని కోరారు. అదేవిధంగా ఈ శిబిరాన్ని ఉద్దేశించి డాక్టర్ బి రవి రాథోడ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ, సీజనల్ వ్యాధి లు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నీటి సంబంధిత వ్యాధుల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని, గత సంవత్సరం మాదిరిగా డెంగ్యూ జ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని క్లోరినేషన్ చేసిన నీటినే త్రాగాలని, మెప్మా సిబ్బంది అందరికీ బీపీ షుగర్ టెస్టులు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ మౌనిక, డాక్టర్ సురేష్, కె వి రాజు హెల్త్ ఎడ్యుకేటర్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, మున్సిపల్ డి.ఈ ఉపేందర్, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్యు రౌండ్ టేబుల్ సమావేశము అడ్డుకున్న పోలీసులు

**మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి**

**పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొ.లక్ష్మణ్ డిమాండ్**




హనుమకొండ కేయు, జూన్ 06 (తీన్మార్ న్యూస్): మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ఆపరేషన్ కగార్ నుఆపివేయాలని కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించాలని కోరుతూ శుక్రవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ బిల్డింగులో తలపెట్టిన రౌండ్ టేబుల్ సమావేశాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభం జరిగే రౌండర్ సమావేశానికి హాజరవడానికి వివిధ ప్రజా సంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు వచ్చారు. సమావేశం జరగకుండా ముందస్తుగా పోలీసులు ఫార్మసీ బిల్డింగ్ కువచ్చి కార్యక్రమం నిర్వహిస్తున్న పి డి ఎస్ యు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ ను పిలిచి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించవద్దని మీకు పర్మిషన్ లేదని అనడంతో ఆయన యూనివర్సిటీ రిజి స్టార్ ద్వారా అనుమతి పొందామని తెలిపినప్పటికీ సమావేశమును జరుగ నివ్వ ఇవ్వలేదు. ఫార్మసీ బిల్డింగు కు హనుమకొండ ఏసిపి యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ సిఐ హనుమకొండ సీఐ తదితర అధికారులు వచ్చి సమావేశం ను జరగనివ్వమని చెప్పారు. ఇక చేసేది లేక వచ్చిన వివిధ ప్రజా సంఘాల నాయకులు బయటికి వచ్చేసారు. అనంతరం యూనివర్సిటీ ప్రిన్సిపల్ ఆఫీస్ నుండి ఫస్ట్ గేట్ వరకు నిరసన ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ లక్ష్మణ్ మాట్లాడుతూ మధ్య భారతంలో శాంతియుత వాతావరణం ఏర్పాటు చేయాలని మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని పి డి ఎస్ యు ఆధ్వర్యంలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశం అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలు పౌర ప్రజాస్వామిక సంఘాలు అనేక కార్యక్రమాలు చేస్తున్నాయని రాష్ట్రంలో ఇటీవల జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు. ఇప్పుడు ఒక విద్యార్థి సంఘం నిర్వహించే ఈ సమావేశాన్ని ఎందుకు అడ్డుకున్నారని ఆయన ప్రశ్నించారు. సమావేశం నిర్వహించే గదికి పోలీసులే తాళవేశారని ఇది ఎంతవరకు సమంజసం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వంద విధానాలు అమలు చేస్తున్నదని గత టిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వ విధానాలకు తేడా ఏమీ లేదని ఇకముందు ఇలాంటి పద్ధతి అనుసరిస్తే గత ప్రభుత్వాలకుపట్టిన గతే పడుతుందని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ఎన్కౌంటర్ హత్యలను ఆపేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాణి నాయకులు జయంత్ టీపీఎఫ్ రాష్ట్ర నాయకులు బి రమాదేవి పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి నాగరాజు న్యూడెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు పి డి ఎస్ యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బండి కోటేశ్వరరావు భారత్ బచావో నాయకులు వెంగల్ రెడ్డి ప్రవీణ్ పిడిఎస్యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అజయ్ డి ఎస్ ఏ నాయకులు శివ ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంగుల దయాకర్ ఎలకంటి రాజేందర్ ఉదయ్ సింగ్ చార్వాక బాసిరెడ్డి జనగాం కుమార్ స్వామి హరిబాబుతోపాటు ఇతర విద్యార్థి సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు జిల్లా, జూన్ 06 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచుటకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు పాఠశాల విద్యాశాఖ ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ తో కలసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ బోధనను క్షేత్రస్థాయిలో విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసి, అలాగే ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన తీరును క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తూ విద్యార్థుల నమోదును పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, గ్యాదరి రమాదేవి, గుళ్ళపెల్లి సాంబయ్య, వయోజన విద్య జిల్లా కోఆర్డినేటర్ వేణుగోపాల్, స్థానిక మండల విద్యాశాఖ అధికారి వజ్జ తిరుపతి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినోద్ కుమార్, ఝాన్సీ, ఉమాదేవి మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై ఈటెల డొంకతిరుగుడు

**అవినీతి జరగలేదన్నట్లుగా వ్యాఖ్యలు**

**కెసిఆర్‌తో కుమ్మక్కయినట్లు స్పష్టం**

**మండిపడ్డ పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

**హైదరాబాద్,జూన్ 6 :** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కేసీఆర్ తప్పేమీ లేదన్నట్లుగా, అంతా కేబినెట్ నిర్ణయం మేరకే జరిగిందని ఈటెల రాజేందర్ బుకాయిస్తున్నారని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఆర్థిక మంత్రిగా ఉన్న వ్యక్తి ప్రాజెక్టు నిధులతో తనకు సంబంధమే లేదని అనడం హాస్యాస్పదమని వ్యాఖ్యలు చేశారు. దేశమంతా కాళేశ్వరం ప్రాజెక్టులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని కోడై కూసిందన్నారు.కాళేశ్వరం కమిషన్ విచారణ అనంతరం బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ చేసిన వ్యాఖ్యలపై మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతికి సంబంధించి విచారణ అనంతరం ఈటెల వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగించాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందని... వేల కోట్ల అవినీతి జరిగిందంటూ గతంలో అనేక సార్లు ప్రధాని సహా పలువురు ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. కానీ ఈటెల అందుకు భిన్నంగా ఈరోజు కమిషన్ ఎదుట ఇచ్చిన వివరణను చూస్తే కేసీఆర్‌తో కుమ్మక్కయినట్లు- స్పష్టమైందన్నారు. కాళేశ్వరంలో ఈటెలకు కూడా వాటాలు ముట్టినందునే కేసీఆర్‌కు



అనుకూలంగా మాట్లాడారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం అవినీతిపై పల్లెత్తు మాట కూడా విచారణ కమిషన్ ఎదుట ఎందుకు చెప్పలేదని ఈ-టె-లను ప్రశ్నించారు. ప్రజలు, రైతుల నుంచి వచ్చిన ఒత్తిళ్ల మేరకే కాళేశ్వరం ప్రాజెక్టు అంచనాలను పెంచినట్లు- ఈటెల చెప్పడం చూస్తుంటే ఆశ్చర్యమేస్తోందన్నారు. ఈ-టె-ల ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నట్లు-ందని అన్నారు. కేసీఆర్‌ను కాపాడేందుకు పూర్తిగా వకాల్తా పుచ్చుకుని వివరణ ఇచ్చినట్లు- ఎంపీ మాటల ద్వారా కన్పిస్తోందన్నారు. పక్కా ప్రీ ఎ÷-లాన్ ప్రకారం కేసీఆర్, హరీష్ రావు, ఈ-టె-ల కూడబలుక్కుని ఒక్కటే సమాధానాలు చెప్పాలని, అవినీతి జరగలేదని బుకాయించేందుకు సిద్ధమై వచ్చి పచ్చి అబద్దాలు వల్లిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ-టె-ల వ్యాఖ్యలు చూస్తుంటే హరీష్ రావుతో ఆయన రహస్యంగా భేటీ- అయ్యారని తాను చెప్పిన మాటలు నిజమని తేలిందన్నారు. టెక్నికల్ కమిటీ- ఇచ్చిన నివేదిక ఆధారంగానే ప్రాజెక్టు కట్టారని చెబుతున్నారన్నారు. కాళేశ్వరంలో వేల కోట్ల అవినీతి జరిగిందని మొత్తుకున్న బీజేపీ నాయకులు ఇప్పుడ ఏ ముఖం పెట్టు-కుని మాట్లాడతారని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌తో బీజేపీకి ఉన్న లోపాయికారి ఒప్పందం మేరకే కేసీఆర్‌ను కాపాడేందుకు ఈటెలతో వివరణ ఇప్పించారా అని నిలదీశారు. దీనిపై బీజేపీ నాయకత్వం సమాధానం చెప్పాలన్నారు. లేదంటే ప్రధాని సహా బీజేపీ పెద్దలకు కూడా వాటాలు ముట్టినట్లే అని.. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రజలంతా భావించాల్సి వస్తుందన్నారు. 'కాళేశ్వరం విషయంలో బీజేపీ తన పంథా మార్చుకుందా? ఈ-టె-ల ఇచ్చిన వివరణ ఆయన సొంతమా? లేక బీజేపీ విధానమా? కాళేశ్వరంలో అవినీతి జరిగిందని బీజేపీ చెబుతుంటే... అసలు అవినీతే జరగలేదని మాట్లాడుతున్న ఈ-టె-లపై చర్యలు తీసుకునే దమ్ముందా? కాళేశ్వరంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించేందుకు సిద్ధమా?' అంటూ మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు.

## మేఘాలయలో వీడని దంపతులు మిస్టరీ


**నవ వధువు సోనమ్ కోసం ముమ్మర గాలింపు**

**కేసును సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం**

**న్యూఢిల్లీ, జూన్ 6:** మేఘాలయ మర్డర్ కేసు మిస్టరీ వీడడం లేదు. కొత్తగా పెళ్లయి ఈశాన్య రాష్ట్రమైన మేఘాలయకి హానీమూన్ వెళ్లిన ఇద్దరు కొత్త దంపతుల్ని హత్య, కిడ్నాప్ చేసిన సంగతి తెలిసిందే. భర్త రాజా రఘువంశీని కిరాతకులు కత్తితో పొడిచి చంపి లోయలో పడేశారు. అతని మృతదేహం డ్రోన్ల సాయంతో కనుగొన్నారు. అయితే, నవ వధువు సోనమ్ రఘువంశీ ఆచూకీ మాత్రం ఇప్పటికీ దొరకడం లేదు. మే 24న ఈ దారుణం చోటుచేసుకోగా ఇంకా సోనమ్ ఆచూకీ దొరక్కపోవడంతో ఈ కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ కి అప్పగించాలని బాధిత కుటుంబీకులు డిమాండ్ చేస్తున్నారు. నవ దంపతులు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్‌కు చెందినవారు. రాజా రఘువంశీ, అతని భార్య సోనమ్ అదృశ్యం కావడానికి ఒక రోజు ముందు షిల్లాంగ్ లోని ఒక హోటల్‌లో దంపతులిద్దరూ నడుస్తూ వెళు_న్న దృశ్యాలు కొత్తగా బయటపడ్డ సిసి ఫుటేజ్‌లో కనుగొన్నారు. ఈ ఫుటేజ్ ఆధారంగా ఈ కేసులో కుట్ర కోణం కూడా ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మర్డర్ మిస్టరీని దర్యాప్తు చేయడానికి ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు- చేసింది మేఘాలయ సర్కార్. మేఘాలయ పోలీసులు దీన్ని హత్య, కిడ్నాప్ కేసుగా నమోదు చేశారు. ఈ జంట అదృశ్యం కావడానికి ముందు హైకింగ్‌కు వెళ్లే సమయంలో సోనమ్ తన ఫ్యామిలీతో మాట్లాడింది. ఇదే ఆమె చేసిన చివరి ఫోన్ కాల్. టూర్ కోసం దంపతులిద్దరూ స్థానికంగా ఒక స్కూటర్‌ను అద్దెకు తీసుకున్నారు. మే 24న తూర్పు ఖాసీ హిల్స్‌లోని సోహ్రారిమ్‌లో ఆ స్కూటర్ పార్క్ చేసి ఉంది. స్కూటర్ దొరికిన ప్రదేశానికి కొంత దూరంలో మే 30వ తేదీన సోమవారం నాడు లోయలో రాజా రఘువంశీ మృతదేహం కనుగొన్నారు. అక్కడే రాజా ఫోన్, అతన్ని చంపడానికి ఉపయోగించినట్లు- భావిస్తున్న కత్తినీ కనుగొన్నారు. ఇది హత్య కేసని స్పష్టంగా తెలుస్తుందని.. రాజా హత్యకు గురయ్యారని అందులో ఎటువంటి సందేహం లేదని తూర్పు ఖాసీ హిల్స్ ఎస్పీ అన్నారు. మేఘాలయ పోలీసులు హత్య కేసు నమోదు చేసి ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. అయితే, సోనమ్ రఘువంశీ ఆచూకీ ఇప్పటికీ దొరకలేదు. ఆమె కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. దర్యాప్తు సంస్థలూ సెర్చ్ ఆపరేషన్ చేస్తున్నాయి.

## ఇథనాల్ కంపెనీ అనుమతులు బిఆర్ఎస్ పుణ్యమే: సంపత్

**హైదరాబాద్,జూన్ 6 :** బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు శవరాజకీయాలు చేస్తున్నారని ఎఐసిసి సంపత్ కుమార్ తెలిపారు. బిఆర్ఎస్ రాజకీయ కుట్రలో భాగంగానే ధన్వాడ ఘటన జరిగిందని, రైతులపై బిఆర్ఎస్ కార్యకర్తలు దాడులు చేశారని మండిపడ్డారు. ఇథనాల్ కంపెనీకి



అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వమే అనుమతి ఇచ్చిందని గుర్తు చేశారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుమతులు ఇచ్చాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎలాంటి అనుమతి ఇవ్వలేదని సంపత్ కుమార్ తెలియజేశారు. రైతుల భూములను ప్రభుత్వం లాక్కోలేదని స్పష్టం చేశారు. ప్రజల జీవితాలతో హరీష్‌రావు రాజకీయం చేయొద్దని సూచించారు. జోగులాం బ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం రాజోలి మండల పరిధిలో పెద్ద ధన్వాడ గ్రామంలో నిర్మించతలపెట్టిన ఇథనాల్ ఫ్యా క్టరీ నిర్మాణంపై 12 గ్రామాల ప్రజలు దాడి చేసిన విషయం తెలిసిందే.

## దండుపాళ్యం బ్యాచ్‌లా దోచుకున్న బిఆర్ఎస్

**వేములవాడ కోడెల మృతిపై ఇంత రాజకీయమా**

**మండిపడ్డ మంత్రి కొండా సురేఖ**

**హైదరాబాద్,జూన్ 6:** వేములవాడ కోడెల మృతిలో బిఆర్ఎస్ రాజకీయం చేసి పబ్బం గడుపుకోవాలని చూస్తోందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ బిఆర్ఎస్ నాయకులపై నిప్పులు చెరిగారు. దండుపాళ్యం బ్యాచ్‌లా ఇష్టారీతిలో పదేళ్లు రాష్ట్రాన్నికెసిఆర్ కుటుంబం దోచుకుందని, కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి చెందుతుంటే విష పురుగులై అడ్డుపడుతున్నారని మంత్రి కొండా అన్నారు. ఈ మేరకు శుక్రవారం మంత్రి కొండా సురేఖ ఓ ప్రకటన విడుదల చేశారు. రాజన్న కోడెలపై రాజకీయం చేయవద్దని, గడిచిన పదేళ్లలో వేములవాడ ఆలయానికి సంబంధించి ఏం చేశారని ఆమె ప్రశ్నించారు. ఘటనపై స్పందించి



బాధ్యతాయుతంగా చర్యలు తీసుకున్నామని అయినా బురద రాజకీయాలు చేస్తూ బిఆర్ఎస్ నాయకులు దిగజారుతున్నారని ఆమె మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేసేముందు పదేళ్ల దుర్మార్గ పాలనపై ఆత్మవిమర్శ చేసుకోవాలని ఆమె హితవుపలికారు. వేములవాడ రాజన్న ఆలయానికి కెసిఆర్ ఇచ్చిన హామీల్లో ఒక్క పైసా కూడా ఇవ్వలేదని మంత్రి గుర్తు చేశారు. నేటి కోడెల దుస్థితికి కెసిఆర్ పాలనే కారణమని ఆమె ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విజయవం తంగా పుష్కరాలు నిర్వహించిందని, 30 లక్షల మంది భక్తులు పుష్కరాలకు వచ్చినా ఎటు-వంటి ఇబ్బందులు కలగలేదని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. వరంగల్ భద్రకాళి ఆలయ విస్తరణ నిర్మాణ పనులను కోట్ల రూపాయలతో చేపట్టామని ఆమె పేర్కొన్నారు. యాదగిరిగుట్ట మీద కెసిఆర్ బొమ్మలను చెక్కించుకున్న బిఆర్ఎస్ నాయకులు దేవుళ్ల విషయంలో మాట్లాడే అర్హత లేదని మంత్రి కొండా మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం యాదగిరిగుట్టకు రూ. 63 కేజీల బంగారు గోపురం తాపడం చేయించినట్లు- మంత్రి గుర్తు చేశారు. సామూహిక కోటి దీపోత్సవం, నదీహారతి, కాళేశ్వరం, యాదగిరి గుట్టలకు మహా కుంబాభిషేకం చేశామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో దేవాదాయ శాఖలో అభివృద్ధి జరిగిందా, బిఆర్ఎస్ ప్రభుత్వం ఇన్ని కార్యక్రమాలు చేసిందా అని మంత్రి నిలదీశారు. సిఎం రేవంత్‌రెడ్డి మాస్టర్ ప్లాన్‌తో రాజన్న ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు- ఆమె తెలిపారు. ఒక్కో నెలలో ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో కోడెలను ఇచ్చి వెళతారని, కొన్ని సార్లు అనారోగ్యంగా ఉన్న కోడెలను వదిలి వెళ్లిన దాఖలాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. ఇలాంటి నేపథ్యంలో జరిగిన సంఘటనలను రాద్ధాంతాం చేసే వారు సిగ్గుపడాలన్నారు. కోడెలు జబ్బుపడ్డప్పుడు సంరక్షించేందుకు 12 మంది పశువైద్య అధికారులను నియంమిచినట్లు- ఆమె గుర్తు చేశారు. గోవులను కాపాడాలని, ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం చిత్త శుద్ధితో ఉందని ఆమె స్పష్టం చేశారు. వేములవాడలో విశాలమైన గోశాల ఏర్పాటు-కు స్థలం పరిశీలించాలని సిఎం సూచించారన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ సమీపంలో ఎన్కేపల్లిలో గోశాల ఏర్పాటు- చేయాలని అధికారులను ముఖ్యమంతి ఆదేశించినట్లు- మంత్రి కొండా తెలిపారు.

## ఢిల్లీ సిఎం రేఖా గుప్తాకు బెదరింపులు

**న్యూఢిల్లీ,జూన్ 6 :** దేశరాజధాని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాను చంపేస్తామంటూ బెదిరింపులు వచ్చాయి. ఘజియాబాద్‌లోని పోలీస్ కంట్రోల్ రూమ్ కు అర్ధరాత్రి దుండగుడు ఫోన్ చేసి.. సిఎంను హత్య చేస్తామని బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో అప్రమత్తమైన అధికారులు ఢిల్లీ సిఎంకు భద్రత కట్టుదిట్టం చేశారు. ఘజియాబాద్ డిప్యూటీ- కమిషనర్ ఆఫ్ పోలీస్ తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం రాత్రి 11:00 గంటల ప్రాంతంలో బెదిరింపు కాల్ వచ్చింది. బెదిరింపు కాల్ చేసిన వ్యక్తి.. తర్వాత ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేశాడు. బెదిరింపులకు పాల్పడిన దుండగుడి పట్టు-కునేందుకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అనుమానితుడిని గుర్తించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు.

## ఆటోను ఢీకొన్న లారీ: ఇద్దరు మృతి

**సంగారెడ్డి,జూన్ 6 :** జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకొచ్చిన ఓ లారీ అదుపుతప్పి ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారు. శుక్రవారం సదాశివపేటలో ఈ ప్రమాదం చోటు-చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్ట్ మార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో చనిపోయిన వారిని సాయికిరణ్, అభిషేక్‌గా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## యాదగిరిగుట్ట దేవస్థానాన్ని టీటీడీ తరహాలో తీర్చిదిద్దుతాం

మొదటి పేజీ తరువాయి

టీటీడీ ఏ విధంగా సేవలు అందిస్తుందో అదే తరహాలో తెలంగాణలో యాదగిరిగుట్ట రాణించాలన్న ఉద్దేశంతో యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధి బోర్డు ద్వారా విశిష్ట సేవలు అందించేలా తీర్చిదిద్దుతామని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు నియోజకవర్గంలోని తిరుమలాపురంలో 'ప్రజాపాలన - ప్రగతిబాట' కార్యక్రమంలో భాగంగా గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణంతో పాటు మొత్తంగా 1,051.45 కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి బోర్డు ఆధ్వర్యంలో విద్యా సంస్థలను యూనివర్సిటీ స్థాయికి అభివృద్ధి చేయడమే కాకుండా దాన్ని దేశంలోనే ఒక గొప్ప యూనివర్సిటీగా గుర్తింపు తెస్తాం. టీటీడీ నిర్వహిస్తున్న తరహాలో గోశాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ఆధ్యాత్మిక సేవలను వైటీడీఏ ఆధ్వర్యంలో విశిష్ట సేవలను అందించే విధంగా అభివృద్ధి చేస్తాం. యాదగిరిగుట్టపై భక్తులు నిద్రించాలన్న సంప్రదాయాన్ని పునరుద్ధరించడమే కాకుండా తరతరాలుగా పిలుచుకున్న యాదగిరిగుట్ట పేరును తిరిగి పెట్టుకున్నాం. 60 కేజీల బంగారంతో స్వామి వారి విమాన స్వర్ణ గోపురం నిర్మాణం పూర్తి చేసుకున్నాం. ఆలేరు ప్రజల చిరకాల వాంఛ గంధమల్ల ప్రాజెక్టును గత ప్రభుత్వంలో పూర్తి చేయలేదు. గత పదేండ్లలో నల్గొండలో ఏ ఒక్క ప్రాజెక్టూ పూర్తి చేయలేదు. ఆలేరుకు తాగునీరు సాగునీరు ఇవ్వలేదు. గత పదేండ్లు గంధమల్ల ప్రాజెక్టును పడావు పెడితే, ఇప్పుడు గ్రామాలు ముంపునకు గురికాకుండా దాన్ని చేపడుతున్నాం. గంధమల్లకు ఎక్కడి నుంచి నీరివ్వాలో తెలుసు. దాన్ని పూర్తిచేస్తాం. గోదావరి జలాలతో మూసీ నదిని ప్రక్షాళన చేస్తామంటే కొందరు అడ్డంపడుతున్నారు. ఆరు నూరైనా మూసీ నది ప్రక్షాళన చేసి తీరుతామని గతంలో చెప్పడం జరిగింది. చేసి తీరుతాం అని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు.

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని నిన్న కేబినేట్ సమావేశంలో చర్చించాం. సమస్యలను ఒక కొలిక్కి తెచ్చాం. ఆ విషయంలో ఉద్యోగులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని, గత పదేండ్లలో ఏనాడైనా మొదటి తారీఖున జీతాలు పడ్డాయా, ఆనాడు జీతాలు చెల్లించలేనివారు ఈ రోజు మాట్లాడుతున్నారు అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహా, తుమ్మల నాగేశ్వర రావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు స్థానిక లోక్‌సభ సభ్యులు, ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. ఆలేరు నియోజకవర్గం మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ కింద 54.70 కోట్ల రూపాయల చెక్కును ఈ సందర్భంగా మహిళా సంఘాల ప్రతినిధులకు అందించారు. పలువురు లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు.

**సీఎం శంకుస్థాపన చేసిన పనుల వివరాలు:**

రూ. 574.56 కోట్లతో గంధమల్ల రిజర్వాయర్
రూ.200 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్
రూ.183 కోట్లతో మెడికల్ కాలేజీ భవనం
రూ.25.50 కోట్లతో యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని మంచినీరు, డ్రైనేజీ, సీసీ, బీటీ రోడ్లు
రూ.7.50 కోట్లతో కొలనుపాక గ్రామంలో హైలెవెల్ బ్రిడ్జి
రూ.6 కోట్లతో కాల్వపల్లి గ్రామంలో హైలెవెల్ బ్రిడ్జి
రూ.8.25 కోట్లతో మోటకొండూరు మండలంలో తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు, పోలీస్ స్టేషన్
రూ. 22.75 కోట్లతో దాతర్పల్లి గ్రామంలో 20 వేల మెట్రిక్ సామర్థ్యం గల గోడౌన్లు
రూ. 21.14 కోట్లతో ఆలేరు అసెంబ్లీ సెగ్మెంట్ బీటీ రోడ్లు
రూ.2.75 కోట్లతో ఆలేరు మార్కెట్ కమిటీలో 2500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్లు

## సరికొత్త టెక్నాలజీ అధ్యయన లక్ష్యంగా డెప్యూటీ సీఎం భట్టి సందర్శన

తెలంగాణ బ్యూరో, జూన్ 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ డిప్యూటీ సీఎం, ఇంధన వనరులశాఖ మంత్రి భట్టి విక్రమార్క నేడు ఏపీలోని కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన కర్నూలు జిల్లాలోని గుమ్మితం తండాలో గల గ్రీన్‌కో గ్రూప్ యొక్క ఇంటిగ్రేటెడ్ రిన్యూవబుల్ ఎనర్జీ స్టోరేజ్ ప్రాజెక్ట్ ను సందర్శించి, పరిశీలించారు. ఈ ప్రాజెక్ట్ ప్రపంచంలోనే అతిపెద్ద సింగిల్ లొకేషన్ రిన్యూవబుల్ ఎనర్జీ స్టోరేజ్ ప్రాజెక్ట్‌గా పేరు పొందింది. 2023లో పూర్తయిన ఈ ప్రాజెక్ట్ 5,230 మెగావాట్ల సామర్థ్యంతో 3,000 మెగావాట్ల సోలార్, 550 మెగావాట్ల విండ్, 1,680 మెగావాట్ల హైడ్రో పవర్‌ను కలిగి రోజుకు 10,800 మెగావాట్ పంప్డ్ స్టోరేజ్ సామర్థ్యం కలిగి ఉంది. తెలంగాణలో 2030 నాటికి 20,000 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో అందుకోసం సరికొత్త సాంకేతికతలను అధ్యయనం చేయడమే లక్ష్యంగా అధికారులతో కలిసి భట్టి ఈ ప్రాజెక్టును సందర్శిస్తున్నారని సమాచారం. రాష్ట్రంలో సోలార్, విండ్, గ్రీన్ హైడ్రోజన్ వంటి రిన్యూవబుల్ ఎనర్జీ టెక్నాలజీని బలోపేతం చేసేందుకు సాంకేతిక, వాణిజ్య అంశాలను పరిశీలించనున్నారు. భట్టి విక్రమార్క గతంలో జపాన్‌లో యమనాషి గ్రీన్ హైడ్రోజన్ కంపెనీని సందర్శించి.. గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ గురించి తెలుసుకున్నారు.

## కేబినెట్ నిర్ణయం మేరకు నిధులు విడుదల చేశాను

హైదరాబాద్, జూన్ 06 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో అవకతవకలపై కాళేశ్వరం కమిషన్ బహిరంగ విచారణ శుక్రవారం సాయంత్రం ముగిసింది. ఈ మేరకు హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌లో విచారణకు హాజరైన మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, కమిషన్ చైర్మన్ పీ చంద్రఘోష్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. విచారణ అనంతరం బయటకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో ప్రభుత్వ ప్రాధాన్యతల ఆధారంగా, కేబినెట్ నిర్ణయం మేరకు నిధులు విడుదల చేశానని స్పష్టం చేశారు. నిధుల విడుదల విషయంలో తన సొంత అజెండాలు ఏమి లేవని అదే విషయాన్ని కాళేశ్వరం కమిషన్‌కు ఎదుట స్పష్టం చేశానని అన్నారు. నిధులు ఎవరికి ఇవ్వాలో కూడా ఇరిగేషన్ శాఖ పరిధిలోనే జరిగిందని అన్నారు. బడ్జెట్ కేటాయింపులను మాత్రమే ఆర్థిక శాఖ చూసుకుందని ఈటల రాజేందర్ తెలిపారు.

**రూ.595 కోట్ల విషయం నాకు తెలియదు**

కాళేశ్వరం ప్రాజెక్ట్ ఎక్కడ కట్టాలనేది ఆర్థిక శాఖకు సంబంధం లేదని ముందుగా రూ.82 వేల కోట్ల వ్యయంగా అంచనా వేశారని తెలిపారు. ఆ తర్వాత ఆ అంచనాలు ఎంతకు పెరిగాయో తనకు తెలియదని అన్నారు. ప్రాజెక్ట్ డీపీఆర్ కోసం రూ.595 కోట్లు ఇచ్చిన విషయం కూడా తనకు తెలియదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి తాను మొట్టమొదటి ఆర్థిక శాఖ మంత్రిగా పని చేశారని, తెలంగాణ సమాజానికి 25 ఏళ్లుగా తాను సుపరిచితుడినని అన్నారు. 2016 తుమ్మిడిహట్టి ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ.16,500 కోట్లని ఆ తరువాత ప్రాజెక్ట్ వ్యయం రూ.38 వేల కోట్లకు పెరిగిందని తెలిపారు. తుమ్మిడిహట్టి ద్వారా నీటి అవసరాలు తీరవనే రిపోర్టులు వచ్చాయని అన్నారు. ప్రత్యామ్నాయం చూడాలని ప్రభుత్వం కోరడంతో కాళేశ్వరాన్ని ఎంపిక చేశారని పేర్కొన్నారు. నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్ రావు చైర్మన్‌గా కేబినెట్ సబ్ కమిటీ వేశారని అందులో తాను తుమ్మల నాగేశ్వర్ రావు సభ్యులుగా ఉన్నామని అన్నారు. టెక్నికల్ కమిటీ రిపోర్ట్ ప్రకారం మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల వద్ద బ్యారేజీలు నిర్మించాలని నిర్ణయించామని తెలిపారు. అనంతరం కేబినెట్ కూడా మొత్తం బ్యారేజీల నిర్మాణానికి ఆమోదం తెలిపిందని అన్నారు. టెక్నికల్ అంశాలన్ని పరిశీలించాకే కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ సమాచారం అంతా కేసీఆర్, హరీశ్‌రావుల వద్దే ఉందని ఈటల పేర్కొన్నారు.

**కేబినెట్‌కు బాస్ కేసీఆర్**

కాళేశ్వరానికి మొదట్లో రూ.63 వేల కోట్ల అంచనా వేయగా క్రమంగా ఆ వ్యయం రూ.83 వేల కోట్లకు పెరిగిందని, చివరికి ఎంతైందో తనకు తెలియదని అన్నారు. కాళేశ్వరం విలువ, ఖర్చుతో ఆర్థిక శాఖకు సంబంధం లేదని కామెంట్ చేశారు. అన్ని విషయాలు ఇరిగేషన్ శాఖతో పాటు కాళేశ్వరం కార్పొరేషన్‌తోనే ముడిపడి ఉన్నాయని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను తాను కట్టానని కేసీఆరే చాలాసార్లు వేదికలపై చెప్పుకున్నారని అన్నారు. కేబినెట్‌కు బాస్ కేసీఆర్ అని నిర్ణయం తీసుకుంది ఆయనేనని కుండబద్దలు కొట్టారు. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ వాస్తవ రిపోర్టులను బయటపెట్టాలని అన్నారు. ఎంత నష్టం జరిగిందో ఎవరు బాధ్యులతో ప్రభుత్వమే చెప్పాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు.

## ఈద్-ఉల్ -అజ్ హా(బక్రీద్) శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

వరంగల్ జిల్లా, జూన్ 06 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని ముస్లింలందరికీ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఈద్- ఉల్ - అజ్ హా(బక్రీద్) పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు కలెక్టర్ ఓ ప్రకటన జారీ చేస్తూ త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలు, ఆనందోత్సాహాలతో పండగ జరుపుకోవాలని కలెక్టర్ కోరారు.



# సిమ్లా ఒప్పందం రద్దుపై పాక్ మడతపేచీ

### ఎలింటి నిర్ణయ తీసుకోలేదన్న విదేశాంగ శాఖ

**ఇస్లామాబాద్, జూన్ 6:** ఇటీవల పహల్గామ్ దాడి తరవాత భారత్ సిమ్లా ఒప్పందం రద్దుచేస్తూ ప్రకటన చేసింది. అయితే దనీఇని పాక్ పెద్దగా పట్టించుకున్నట్లుగా కనిపించడం లేదు. ఏప్రిల్‌లో పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన తర్వాత నుంచి భారత్-పాక్ సంబంధాలు పూర్తిగా క్షీణించాయి. భారత్ సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. ఆ తర్వాత మే 7వ తేదీన పాకిస్థాన్, పీవోకేలోని 9 ఉగ్ర స్థావరాలపై దాడులు చేసింది. ఆ తర్వాత మే 8,9,10 తేదీల్లో పాక్ సైన్యం భారత మిలిటరీ బేస్‌లపై దాడికి యత్నించగా.. మన దళాలు తిప్పికొట్టాయి. ఆ తర్వాత పాక్ అభ్యర్థన మేరకు భారత్ ఆపరేషన్ సిందూర్‌కు తాత్కాలిక విరామం ప్రకటించిన విషయం తెలిసిందే. భారత్‌తో 1972లో జరిగిన సిమ్లా ఒప్పందం నుంచి వైదొలగే అంశంపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పాకిస్థాన్ విదేశాంగ శాఖ వివరణ ఇచ్చింది. ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసీఫ్ మాట్లాడుతూ సిమ్లా ఒప్పందానికి ఇక విలువలేదు.. అదొక డెడ్ డాక్యుమెంట్ అని వ్యాఖ్యానించారు. సింధూజలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేశారో లేదో తెలియదు గానీ.. సిమ్లా అగ్రిమెంట్ పనైపోయిందని పేర్కొన్నారు. దీంతో తాము 1948 నాటి స్థితికి చేరుకొన్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న నియంత్రణ రేఖ కాస్తా కేవలం కాల్పుల విరమణ రేఖగా భావిస్తామన్నది ఆయన ఉద్దేశం. 1948 భారత్-పాక్ యుద్ధం తర్వాత దీనిని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో విదేశాంగశాఖ ప్రతినిధి వివరణ ఇస్తూ భారత్‌తో ఏ ద్వైపాక్షిక ఒప్పందాన్ని రద్దు చేసుకోవడానికి అధికారికంగా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో ప్రస్తుతం ఆ దేశంతో ఉన్న సిమ్లా ఒప్పందంతో సహా అన్ని ద్వేపాక్షిక ఒప్పందాలు అమల్లో ఉంటాయఅని ఆ దేశానికి చెందిన ది ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్‌కు వెల్లడించారు. 1971లో భారత్-పాక్ యుద్ధం తర్వాత ఈ ఒప్పందం చేసుకొన్నారు. దీని ప్రకారం భారత్-పాక్ సంబంధాల నిర్వహణకు సంబంధించిన చర్యలు తీసుకొంటారు. ఈ ఒప్పందం ద్వారా శాంతియుత ద్వైపాక్షిక సంబంధాలను పునరుద్ధరించుకోవాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని రెండు దేశాలు తీర్మానించాయి. ఇందులో కశ్మీర్ అంశమూ ఉంది. ఈ ఒప్పందంపై అప్పటి భారత ప్రధాని ఇందిరా గాంధీ, పాక్ అధ్యక్షుడు జుల్ఫికర్ అలీ భుట్టో సంతకాలు చేశారు. దీని ప్రకారం ఇరుదేశాలు మూడో దేశం జోక్యం లేకుండా ద్వైపాక్షిక చర్చల ద్వారా వివాదాలను పరిష్కరించుకోవాలి. జమ్మూ కశ్మీర్‌లో కాల్పుల విరమణ లైన్‌గా నియంత్రణ రేఖను పునర్నిర్వచించడం. దానిని మార్చకూడదన్న నిర్ణయానికి రెండు దేశాలు కట్టుబడటం. బంగ్లాదేశ్ సార్వభౌమత్వాన్ని గుర్తించడంతోపాటు- ఆ దేశంతో సంబంధాలను సాధారణ స్థితికి తేవడానికి పాకిస్థాన్ కట్టుబడటం వంటి అంశాలున్నాయి.

# ఎన్నో ప్రతేకతలు ఉన్న చీనాబ్ రైలు వంతెన

### విపరీతమైన గాలులు..భకంపాలను తట్టుకునేలా నిర్మాణం

### భారత్ సహా అనేక విదేశీ కంపెనీల కలయికతో బ్రిడ్జి పూర్తి

### ఈఫిల్ టవర్ కన్నా, కుతుబు మినార్‌కన్నా అత్యంత ఎత్తు

**శ్రీనగర్, జూన్ 6:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం జమ్మూ కాశ్మీర్‌లో పర్యటించిన సందర్భంగా ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు మార్గాన్ని ప్రారంభించారు. ఇది ఎన్నో ప్రత్యేకతలను సంతరించుకుంది. నిర్మానం మొదలు, ఎత్తు వరకు అన్నీ ప్రత్యేకతలు దీని సొంతం. ఈ ప్రాజెక్టు కశ్మీర్ లోయను మిగతా ప్రాంతాలను అనుసంధాస్తుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అత్యంత కీలకమైన విషయం ఏంటంటే.. కొత్త రైల్ మార్గంలో ప్రపంచంలోనే ఎత్తయిన రైల్వే ఆర్చ్ వంతెనను నిర్మించారు. అదే చీనాబ్ రైల్వే వంతెన. ఈ మార్గంలో రెండు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను కూడా ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. చీనాబ్ నదికి 359 మీటర్ల ఎత్తులో దీనిని నిర్మించారు. ఇది ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన వంతెన. ఇది ఐఫిల్ టవర్ కంటే 35 మీటర్లు ఎత్తు, ఢిల్లీలోని కుతుబ్ మీనార్ కంటే ఐదు రెట్లు ఎత్తుగా ఉంటుంది. ఈ వంతెన కాట్రా, శ్రీనగర్ మధ్య ప్రయాణ సమయాన్ని 3 గంటలు తగ్గించనుంది. ఇది ఉదంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింక్‌లో భాగం. ఈ వంతెన సలాల్ ఆనకట్ట సమీపంలో చీనాబ్ నదిపై 1,315 మీటర్ల పొడువుతో నిర్మించారు. ఈ వంతెనను తీవ్రమైన భూకంపాలు, భారీ స్థాయిలో గాలులు వీచినా తట్టుకుని నిలబడేలా నిర్మించారు. ఈ అద్భుతమైన వంతెన నిర్మాణం వెనుక చాలా కంపెనీల శ్రమ దాగి ఉంది. విపత్కర పరిస్థితుల్లో, కఠినమైన భూభాగాల్లో ఈ వంతెనను నిర్మించడానికి అంతర్జాతీయ స్థాయిలోని కంపెనీలు, భారతీయ సంస్థలు సంయుక్తంగా పనిచేశాయి. వంతెన రూపకల్పన, నిర్మాణ బాధ్యతలను వీఎస్ఎల్ ఇండియా, దక్షిణ కొరియాకు చెందిన ఆల్ట్రా కన్‌స్ట్రక్షన్ అండ్ ఇంజనీరింగ్ కంపెనీ ఆఫ్కాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు అప్పగించారు. దీని పునాది డిజైన్ బాధ్యతను బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌కు అప్పగించారు. ఇక పునాది స్థిరత్వాన్ని ఢిల్లీకి చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విశ్లేషించింది. ఈ వంతెనను బ్లాస్ట్ ప్రూఫ్‌గా నిర్మించడంలో రక్షణ పరిశోధన, అభివృద్ధి సంసంథ కూడా భాగస్వామ్యమైంది. ఫిన్లాండ్‌కు చెందిన డబ్ల్యూఎస్పీ గ్రూప్ వయాడక్ట్, ఫౌండేషన్‌లను రూపొందించగా.. జర్మన్‌కు చెందిన లియోన్‌హార్డ్ ఆంద్రా కంపెనీ ఆర్చ్‌ను రూపొందించింది. చీనాబ్ వంతెన ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా కీలక పోస్ట్ చేశారు. 'జూన్ 6, జమ్మూ కశ్మీర్ ప్రజలకు నిజంగా ప్రత్యేకమైన రోజు. రూ. 46,000 కోట్ల విలువైన కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించడం జరుగుతుంది. ఇది ప్రజల జీవితాలపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. అసాధారణ మైన నిర్మాణ శైలితో పాటు చీనాబ్ రైలు వంతెన జమ్మూ, శ్రీనగర్ మధ్య కనెక్టివిటీని మెరుగుపరుస్తుంది. అంజి వంతెన భారతదేశంలోనే మొట్టమొదటి కేబుల్ స్టేడ్ రైలు వంతెనగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## మళయాళ నటుడు చాకో కారుకు ప్రమాదం

### తమిళనాట ప్రమాదంలో తండ్రి మృతి

**చెన్నై,జూన్ 6 :** ప్రముఖ మలయాళ నటుడు, దసరా సినిమా విలన్ షైన్ టామ్ చాకో కుటుంబం ఘోర రోడ్డు ప్రమాదానికి గురైంది. శుక్రవారం ఉదయం వారు ప్రయాణిస్తున్న కారు ఓ లారీని ఢీకొట్టింది. తమిళనాడులోని పాలకొట్టాయ్ సమీపంలో ఉదయం 7 గంటల ప్రాంతంలో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో చాకో తండ్రి అక్కడికక్కడే చనిపోయాడు. చాకో, చాకో తల్లి తీవ్రంగా గాయపడ్డారు. కారు డ్రైవర్, చాకో తమ్ముడికి కూడా గాయాలు అయినట్లు తెలుస్తోంది. గాయపడ్డ వారిని హుటాహుటిన ధర్మపురి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

# ఉపాధిరంగంగా ఫుడ్ ప్రాసెసింగ్

### పటిష్టంగా వ్యవసాయ అనుబంధ రంగం

### ఉపాధి, ఉద్యోగాలకు ఇదే సరైన మార్గం



**న్యూఢిల్లీ, జూన్ 6:** వ్యవసాయంరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారేలా ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన అసవరం ఉందని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణమిదేనని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కూలీ కోసం పట్టణాలకు తరలి వెళుతున్న వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని సూచిస్తున్నారు. అలా చేయడంవల్ల ఆధునిక వ్యవసాయరంగం మారగలదని అన్నారు. ఇప్పుడు పండుతున్న పంటలకు కూడా సరైన ప్రాసెసింగ్ యూనిట్లు లేవని అంటున్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని అంటున్నారు. ఇలాంటి యూనిట్లు పెట్టేవారిని ప్రోత్సహించాలి. బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమి సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందిం చాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. వంటనూనెల మిల్లలును దేశీయంగా రూపొదించి, మన నూనెలను మనమే వాడగలిగేలా చేయాలన్నారు. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. అప్పుడు మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం వస్తుందని అన్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచుకుంటూ.. ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సి ఉంది. అందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పెంచుకోవాల్సి ఉంది. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారు తున్నారు. చిన్నాచితక వ్యాపారాలతో తోపుడు బళ్లు నడుపుతున్నారు. వ్యవసాయ భూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చ లేక,అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇప్పుడు అనేకమంది మళ్లీ వ్యవసాయం వైపు మళ్లుతున్నారు. వారి శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకునేలా చేయాలి. ఈ క్రమంలో విదేశాలకు భారీగా ఎగుమతి చేసేలా పంటలు పండించగలగాలి. దీంతో మనకు విదేశీమారకం కూడా ఆదా కాగలదు. అలా పంటలు పండించే సత్తా మన రైతాంగానికి ఉందని గుర్తుంచుకోవాలి. మన రైతులనే ప్రోత్సహించి మన పంటలనే కాపాడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్దిగా ఎదిగేలా చేయాలి.



# పత్తి సాగుకే రైతుల మొగ్గు

### సోయాతో నష్టాలు తప్పవన్న భయం

**ఆదిలాబాద్, జూన్ 6:** ఆదిలాబాద్ జిల్లాలో ఏటా పత్తి సాగుకే రైతులు మొగ్గు చూపుతున్నారు. ఈ ఏడాది పత్తి పంట సాగు వైపే రైతులు మళ్లీ పరుగులు తీస్తున్నారు. గత అనుభవంతోనే ఈసారి పత్తి పంటను సాగు చేసేందుకు రైతులు అధికంగా ఆసక్తి చూపుతున్నారు.వర్షాధార పంటగా సాగయ్యే పత్తికి జిల్లా వాతావరణం అనుకూలంగా ఉండడంతో పాటు నల్లరేగడి భూముల్లో అధిక దిగుబడులు రావడమే అసలు కారణమని రైతులు చెబుతున్నారు. అధికారులు మాత్రం మిశ్రమ పంటలను సాగు చేస్తేనే మంచి ఫలితాలు వస్తాయని సూచిస్తున్నారు. రైతులు స్వయంగా పత్తి పంటను సాగు చేసిన అనుభవంతోనే ముందుకు సాగుతున్నారు. తొలకరి వర్షాలకే పత్తి పంటను విత్తుతే చీడ పీడల నుంచి తట్టుకుని అధిక దిగుబడులు వస్తాయని పేర్కొంటున్నారు. వాణిజ్య పంటగా పత్తి పంటతో అప్పులు తీరే అవకాశం ఉందని రైతులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా సంప్రదాయ పంటల సాగుతో రైతులకు భారీ నష్టాలు వస్తున్నాయని భావించిన ప్రభుత్వం గత ఏడాది నుంచి పత్తి పంట సాగును ప్రోత్సహిస్తూ వస్తోంది. దీంతో ప్రత్యామ్నాయ పంటలైన సోయా, కంది పంటల సాగు తగ్గుతూ వస్తోంది. పంట చేతికి వచ్చే సమయంలో సోయా, కంది పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతూ లబోదిబో మంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ఏడాది పత్తి పంటనే సా గు చేసేందుకు జిల్లా రైతులు అ ధికంగా ఆసక్తి చూపుతున్నారు. అయితే అధికారులు భావిస్తున్నట్లుగా మిశ్రమ పంటల సాగు విస్తీర్ణం తగ్గి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగే అవకాశం కనిపిస్తుంది.అంచనాలకు మించిన ధరలుఅంతర్జాతీయ మార్కెట్‌లో ధరల ఎచ్చుతగ్గుల కారణంగా పత్తి పంటకు ధరలు ఉండవని ప్రచారం జరిగినప్పటికీ గతేడు పత్తి పంటల ధరలు అంచనాలకు మించి ధర పలికింది. పంట చేతికి వచ్చినప్పటి నుంచి కొనుగోలు ముగిసే వరకు మద్దతు ధరను మించిన ధరలేదక్కాయి. తెల్ల బంగారం సిరులు కురిపించడంతో ఈ సారి కూడా రైతులు పత్తి పంటపై భారీ ఆశలు పెట్టుకుంటున్నారు. దీంతో ఈ ఖరీఫ్‌లో జిల్లాలో 20వేల ఎకరాలకు పై గా పత్తి పంట సాగు విస్తీర్ణం పెరిగిందని అధికారులే చెబుతున్నారు. ఇప్పటికే రైతులు విత్తనాలను కొనుగోలు చేసి తొలకరి వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. ఒక ఏడాది నష్టం వచ్చిన మరో ఏడాది ఆదుకోకపోతుందా అనే భావనతో పత్తి పంటను సాగు చేసేందుకు రైతులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. అయితే ధరలు భాగానే ఉన్న పెట్టుబడి ఖర్చులు మరింతగా పెరిగి పోవడంతో లాభాలు అంతంత మాత్రంగానే వస్తున్నాయని రైతులు వాపోతున్నారు. జిల్లా సాగు భూమి విస్తీర్ణం 5 లక్ష ల 71 వేల ఎకరాలు కాగా ఈ సారి 3లక్షల 95వేల 200 ఎకరాలలో పత్తిపంట సాగయ్యే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఖరీఫ్ పంటల సాగుకు వ్యవసాయశాఖ అధికారులు ప్రణాళికలను సిద్ధం చేశారు. గతేడా కంటే ఈ ఏడాది సాగు విస్తీర్ణం గణనీయం గా పెరుగనుంది. మూడు నాలుగేళ్లుగా విస్తీర్ణం తగ్గినా గత ఏడాది ధరలు పుంజుకోవడంతో ఈసారి సాగుపై రైతులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు.

# ఖరీఫ్ ప్రణాళిక సిద్ధం

### సబ్సిడీపై విత్తనాల సరఫరా

**గుంటూరు, జూన్ 6:** ఈ ఏడాది ఖరీఫ్‌లో సాధారణ సాగు విస్తీర్ణం జరుగుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. ఈ మేరకు ఖరీఫ్ ప్రణాళికలను వ్యవసాయ అధికారులు సిద్ధం చేశారు. తొలకరి జల్లులు కురవగానే వరిసాగు చేసే పొలాల్లో పచ్చి రొట్ట ఎరువు సాగు చేయాలని వ్యవసాయ శాఖ రైతులకు సూచిస్తోంది. గ్రామాల్లో వ్యవసాయ సదస్సులు నిర్వహించి పంటల సాగుపై వ్యవసాయ అధికారులు సూచనలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సబ్సిడీపై రైతులకు పచ్చిరొట్ట ఎరువు సాగుకు విత్తనాలు పంపిణీ వ్యవసాయ శాఖ చేపట్టింది. పిల్లి పెసర, జనుము, జీలుగ విత్తనాలు సబ్సిడీపై పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి ఒకరు తెలిపారు. ఖరీఫ్ సీజన్ పంటల సాగుకు అన్నదాతలు దుక్కులు దున్ని పొలాలను సిద్ధం చేస్తున్నారు. తొలకరి జల్లులు కురవగానే సాగు ఆరంభించేందుకు అన్నదాతలు విత్తన సేకరణలో నిమగ్నమయ్యారు. కోటి ఆశలతో రైతులు పంటల సాగుకు సమయత్తమయ్యారు.గత ఏడాది పంటల సాగు ఆశాజనకంగా ఉంది. సకాలంలో వర్షాలు కురవటం, సాగర్ జలాశయం నిండటంతో వరి, పత్తి, మిరప ప్రధాన పంటలు విస్తృతంగా సాగయ్యాయి. ఈ ఏడాది కూడా సకాలంలో వర్షాలు కురవాలని రైతులు వరుణుడిని ప్రార్థిస్తున్నారు. రుతుపవనాలు ప్రభావంతో మే నెలాఖరుకే వర్షాలు మొదలయ్యాయి. అయితే మధ్యలో మళ్లీ వారం రోజుల గ్యాప్ వచ్చింది.ఈయేడు భార వర్షపాతం నమోదు అవుతుందని వాతావం-ణశాఖ వెల్లడించింది. గత ఏడాది జిల్లా అంతట పంటల సాగు ఆశాజనకంగా ఉంది. ఖరీఫ్, రబీ సీజన్‌లలో సాధారణ విస్తీర్ణంలో 90 శాతానికి పైగా ఒక్క ఖరీఫ్‌లో పంటలు సాగు అయ్యాయి. గత ఖరీఫ్‌లో వరి, మిరప సాగు గణనీయంగా పెరిగింది. రబీలో కూడా విస్తృతంగా వరి సాగు చేశారు. పత్తి, అపరాల పంటల సాగు గత ఏడాది గణనీయంగా తగ్గింది. సకాలంలో వర్షాలు కురవటంతో గత ఏడాది జూన్ నెలాఖరుకు పత్తి సాగు ప్రారంభమైంది. ఈ ఏడాది పత్తి, మిరప, వరి విత్తనాలను పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. వర్షాలు కురవగానే పత్తి సాగు చేసేందుకు రైతులు సిద్ధమయ్యారు. ఈ పరిస్థితి కానరావడం లేదు. పత్తి, మిరప విత్తనాలు పంపిణీ చేయాలంటే విత్తన ఒప్పందం తప్పనిసరి. ఈ పక్రియ ఇంకా ఒక కొలిక్కిరాలేదు. దీంతో విత్తన పంపిణీ జరుగుతుందా లేదా అనే సందేహాలు నెలకొన్నాయి. వరి విత్తనాలు కూడా పంపిణీపై ఇంకా స్పష్టత రాలేదు. డిమాండ్‌కు తగ్గట్టుగా ఏపీ సీడ్స్ వద్ద విత్తన నిల్వలు లేవు. విత్తన డిమాండ్‌పై మండలాల వారీగా వ్యవసాయ అధికారులు నివేదికలు సిద్ధం చేశారు. విత్తన సమస్యలు రైతులను వెంటాడే పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు విత్తన నిల్వలపై దృష్టి సారించాలి. అన్నదాతలు వ్యవసాయ పనులు మొదలు పెట్టారు. వీరి ఆత్రుతను విత్తనాలు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. డిమాండ్ ఉన్న ప్రత్తి విత్తనాల ప్యాకెట్‌ను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దీంతో రైతులు అదే బీటీ విత్తనం కొనుగోలుకు మక్కువ చూపుతున్నారు.





# రిటైర్మెంట్‌తో మా నాన్న నిరాశపడ్డాడు

## టీమ్ఇండియా స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ

టీమ్ఇండియా స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ సడెన్?గా టెస్టు క్రికెట్?కు రిటైర్మెంట్ ప్రకటించడం క్రీడా ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురి చేసింది. రోహిత్ టెస్టులకు గుడ్? బై చెప్పడం తన ఫ్యాన్స్‌కు అస్సలు నచ్చలేదు. అయితే ఈ నిర్ణయం అభిమానులనే కాదు, హిట్‌మ్యాన్ తండ్రిని కూడా బాధ పెట్టింది. తన తండ్రికి వన్డే, టీ20 ఫార్మాట్ కంటే టెస్టు క్రికెటే ఎంతో ఆసక్తి అంట. ఈ విషయాన్ని రోహిత్ తాజాగా చెప్పాడు. అందుకే ఈ రిటైర్మెంట్‌తో తన తండ్రి నిరాశ పడినట్లు తెలిపాడు.'మా నాన్న ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలో పని చేసేవారు. మా కెరీర్ కోసం ఆయన అనేక త్యాగాలు చేశారు. ఆయనకు టెస్టు క్రికెట్ అంటే చాలా ఇష్టం. నేను వన్డేలో 264 పరుగులు చేసినా, మా నాన్న పెద్దగా ప్రశంసించలేదు. అది నాకు ఇప్పటికీ గుర్తుంది. కానీ టెస్టు క్రికెట్‌లో 30, 40, 50, 60 పరుగులు చేసిన సందర్భాల్లో ఆ ఇన్నింగ్స్ గురించి నాతో కచ్చితంగా మాట్లాడేవారు. ఆయన టెస్టు ఫార్మాట్?పై ప్రేమ ఉందనేందుకు ఇదే నిదర్శనం. అందుకే నేను టెస్టు రిటైర్మెంట్ అనౌన్స్ చేయడం ఆయనకు నచ్చలేదు. కానీ తర్వాత ఆయన నా నిర్ణయాన్ని అంగీకరించారు' అని రోహిత్ శర్మ ముంబయిలో పాల్గొన్న ఈవెంట్?లో వివరించాడు. కాగా, 2014లో శ్రీలంకపై వన్డే మ్యాచ్‌లో రోహిత్ 264 పరుగులు చేసి చరిత్ర సృష్టించాడు. కాగా, రోహిత్ గతనెల 07న టెస్టుల నుంచి తప్పుకుంటున్నట్లు అకస్మాత్తుగా ప్రకటన చేశాడు. ఈనెలలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్తాడని భావించిన క్రమంలో రోహిత్ నిర్ణయం అందర్నీ షాక్‌కు గురి చేసింది. 2013లో టెస్టుల్లో అరంగేట్రం చేసిన హిట్?మ్యాన్ 12ఏళ్లు టీమ్ఇండియాకు ప్రాతినిధ్యం వహించాడు.సుదీర్ఘ టెస్టు కెరీర్‌లో భారత్ తరఫున రోహిత్ 67 మ్యాచ్?లు ఆడాడు. అందులో 40.58 సగటున 4301 పరుగులు చేశాడు. ఇందులో 12 సెంచరీలు, 18 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 88 సిక్స్?లు బాదాడు. గతేడాది డిసెంబర్‌లో ఆస్ట్రేలియాపై చివరి టెస్టు ఆడాడు. 2024లోనే టీ20లకు కూడా రిటైర్మెంట్ ఇచ్చేసిన రోహిత్ ఇకపై వన్డేల్లోనే కనిపించనున్నాడు.

# రోహిత్ శర్మనే నాకు ఆదర్శం

## యువ క్రికెటర్ శుభ్‌మన్ గిల్



టీమిండియా క్రికెట్‌లో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. ఇటీవల టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన యువ క్రికెటర్ శుభ్‌మన్ గిల్, గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో తన భావాలను బహిరంగంగా పంచుకున్నాడు. ఈ సమావేశంలో గిల్‌తో పాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కూడా పాల్గొన్నారు. ఇంగ్లండ్ పర్యటన నేపథ్యంలో జరిపిన ఈ సమావేశంలో శుభ్‌మన్ కీలక వ్యాఖ్యలు చేశాడు.గిల్మాట్లాడుతూ,రోహిత్ శర్మ తరహాలోనే ఆటగాళ్ల కెప్టెన్‌గా ఉంటానని టీమిండియా నయా సారథి తెలిపాడు. టీమిండియా టెస్ట్ కెప్టెన్సీ సవాల్‌తో కూడుకున్నదని, ఈ ఛాలెంజ్‌ను స్వీకరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని చెప్పాడు. కెప్టెన్‌గా ప్రత్యేకమైన శైలిని అనుసరించానని స్పష్టం చేశాడు. ఆటగాళ్లలో భద్రతభావాన్ని కలిగిస్తానన్నాడు. ఇంగ్లండ్ పర్యటన నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తో కలిసి శుభ్‌మన్ గిల్ గురువారం మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. ఇంగ్లండ్ పర్యటనను ఉద్దేశించి ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు. గిల్ మాట్లాడుతూ,వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా బుమ్రా అన్ని మ్యాచ్‌లకు అందుబాటులో లేకపోతే అతని స్థానాన్ని భర్తీ చేయగల ఆటగాళ్లు జట్టులో ఉన్నారని గిల్ తెలిపాడు. 'భారత జట్టులో నాణ్యమైన పేసర్లు ఉన్నారు. మా పేస్ విభాగం బలంగా ఉంది. మా పేసర్లు ఎలాంటి స్థితిలోనైనా రాణించి జట్టును గెలిపించగలరు.కెప్టెన్‌గా నేను ప్రత్యేకమైన శైలిని అనుసరించను. రోహిత్ శర్మ తరహాలోనే ఆటగాళ్లకు అండగా ఉంటూ వారితో సత్సంబంధాలు పెంచుకుంటా. వారితో మాట్లాడుతూ భద్రతాభావాన్ని కలిగిస్తా. వాళ్లతో వాళ్ల బలాలు, బలహీనతల గురించి చర్చిస్తా.ఓ సారథిగా ఇది చాలా ముఖ్యం. భద్రతా భావం కలిగినప్పుడే ఆటగాళ్లు నూరు శాతం కష్టపడతారు.ఇంగ్లండ్ పర్యటనలో బ్యాటర్‌గా జట్టును ముందుండి నడిపించాలని భావిస్తున్నా. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ సుదీర్ఘ కాలం భారత జట్టుకు ఆడి ఎన్నో విజయాలు అందించారు. వారి స్థానాలను భర్తీ చేయడం చాలా కష్టం.అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు. జూన్ 20 నుంచి టీమిండియా ఇంగ్లండ్ పర్యటన ప్రారంభం కానుంది. లీడ్స్ వేదికగా జరిగే తొలి టెస్ట్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్ మొదలవ్వనుంది. ఈ సిరీస్‌తోనే డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్ కు తెరలేవనుంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేకుండా టీమిండియా ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. దాంతో ఈ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# సంబరాలతో జనాల ప్రాణాలు తీయడం సరికాదు

## టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) విజయోత్సవ సంబరాల్లో చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటనపై టీమిండియా మాజీ హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఘాటుగా స్పందించాడు. విజయోత్సవాలతో జనాల ప్రాణాలు తీయడం సరికాదన్నాడు. క్రీడా విజయాలను ఉత్సవంగా జరపడానికి రోడ్ షోలు అవసరం లేదని అభిప్రాయపడ్డాడు. ఇంగ్లండ్ పర్యటన నేపథ్యంలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి గంభీర్ గురువారం మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా తొక్కిసలాట ఘటనపై మాట్లాడుతూ.. భవిష్యత్తులోనైనా ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని చెప్పాడు.'విజయోత్సవ వేడుకల కంటే జనాల ప్రాణాలు ముఖ్యం. ఇక ముందైనా మనం జాగ్రత్తగా ఉండాలి. ఇలాంటి రోడ్ షోలు చేయవద్దు. క్రీడా విజయాలను ఉత్సవంగా జరపడానికి రోడ్ షోలు అవసరం లేదు.'అని గంభీర్ పేర్కొన్నాడు. ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా కొన్ని మ్యాచ్‌లకు దూరంగా ఉంటాడని గౌతమ్ గంభీర్ స్పష్టం చేశాడు. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా అతన్ని అన్ని మ్యాచ్‌లు ఆడించలేమని చెప్పాడు. బుమ్రా గైర్హాజరీలోనూ రాణించే పేస్ విభాగం భారత్‌కు ఉందని తెలిపాడు.'ఏ మూడు మ్యాచ్‌ల్లో బుమ్రాను ఆడించాలనేదానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. అతను ఎన్ని మ్యాచ్‌లు ఆడుతాడనేది కూడా ఇంకా ఖరారు కాలేదు. బుమ్రా స్థానాన్ని భర్తీ చేయడం ఎప్పుడైనా కష్టమే. కానీ మా బౌలింగ్ విభాగంలో బుమ్రాను భర్తీ చేసే క్వాలిటీ బౌలర్లు ఉన్నారు. బుమ్రా గైర్హాజరీతో మరొకరికి అవకాశం దక్కుతుంది. ఛాంపియన్స్ ట్రోఫీలో కూడా ఇదే జరిగింది. భారత జట్టులో ప్రతిభావంతులకు కొదవ లేదు. మ్యాచ్ ఫలితాలను బట్టి బుమ్రాకు ఏ మ్యాచ్‌ల్లో విశ్రాంతి ఇవ్వాలనేది నిర్ణయిస్తాం. ఛాంపియన్స్ ట్రోఫీ విజయం తర్వాత కూడా నేను ఒత్తిడిలో ఉన్నా. ఎందుకంటే కోచ్‌గా ఎప్పుడూ మంచి ఫలితాలు రావాలని నేను కోరుకుంటా. ప్రతీ మ్యాచ్‌లోనూ జట్టు నెగ్గాలని భావిస్తా. కరుణ్ నాయర్ కౌంటీ క్రికెట్ అనుభవం, అతని ఫామ్ టీమిండియాకు ఉపయోగపడుతుంది.'అని గంభీర్ చెప్పుకొచ్చాడు.

# చాహల్ గురించి ఆర్జే మహ్వాష్ భావోద్వేగ పోస్ట్

2025లో యుజ్వేంద్ర చాహల్ జట్టు పంజాబ్ కింగ్స్ ఫైనల్‌కు చేరుకుంది. కానీ విరాట్ కోహ్లీ జట్టు ఆర్సీబీ వారిని 6 పరుగుల తేడాతో ఓడించింది. 17 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఆర్సీబీ ట్రోఫీని గెలుచుకుంది. అందువల్ల, దేశవ్యాప్తంగా సంబరాలు జరిగాయి. ఇంతలో, యుజ్వేంద్ర జట్టు ఓటమిపై గర్ల్‌ఫ్రెండ్ మహ్వాష్ తన బాధను వ్యక్తం చేసింది. మహ్వాష్ సోషల్ మీడియాలో ఒక భావోద్వేగ పోస్ట్‌ను షేర్ చేసింది. ఇప్పుడు ఈ పోస్టు వైరల్ అవుతోంది. చాహల్ మొత్తం సీజన్ గాయాలతో ఆడిన సంగతి చెప్పుకొచ్చింది. మహ్వాష్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఇప్పటి వరకు చూడాని చాలా ఫొటోలను పంచుకున్నారు. ఈ చిత్రాల్లో ఆమె యుజ్వేంద్ర చాహల్, ప్రీతి జింటా, పంజాబ్ కింగ్స్ జట్టు ఆటగాళ్లతో వేర్వేరు ప్రదేశాల్లో దిగిన ఫొటోలు ఉన్నాయి. ఒక చిత్రంలో, ఆమె చాహల్, ప్రీతి ఇద్దరితో కనిపించింది.. ఈ చిత్రాలతోపాటు చాహల్ గురించి సోషల్ మీడియాలో మహ్వాష్ సుదీర్ఘమైన పోస్టు పెట్టారు. 'అతను పోరాడాడు, గట్టిగా నిలబడ్డాడు. చివరి మ్యాచ్ వరకు ఆడాడు. రెండో మ్యాచ్‌లోనే అతని పక్కటెముకలకు గాయాలు అయ్యాయి తరువాత బౌలింగ్ చేస్తున్నప్పుడు అతని వేలు విరిగిపోయిందని ప్రజలకు తెలియదు. కాబట్టి యుజ్వేంద్ర చాహల్ కోసం ప్రత్యేక పోస్ట్, ఈ వ్యక్తి మొత్తం సీజన్‌లో 3 ఫ్రాక్చర్లతో ఆడాడు. అతను నొప్పితో అరుస్తూ బాధపడుతున్న మనమందరం చూశాము కానీ అతను వెనక్కి తగ్గడం ఎప్పుడూ చూడలేదు.' మహ్వాష్ ఇంకా ఏం రాశారంటే, 'మీ వెంట పెద్ద యోధుడు ఉన్నాడు. జట్టు చివరి బంతి వరకు పోరాడుతూనే ఉంది. ఈ సంవత్సరం ఈ జట్టుకు మద్దతుదారుగా ఉండటం గౌరవంగా ఉంది. బాగా ఆడిన వారు, ఈ ఫొటోస్‌లో ఉన్న ప్రతి ఒక్కరూ నా హృదయానికి దగ్గరగా ఉన్నారు. వచ్చే ఏడాది కలుద్దాం. అలాగే, టైటిల్ గెలుచుకున్నందుకు అభిమానులకు చాలా అభినందనలు..' అని ముగించారు.





# స్పిన్నర్ పీయూశ్ చావ్లా రిటైర్మెంట్

టీమ్ఇండియా సీనియర్ లెగ్ స్పిన్నర్ పీయూష్ చావ్లా అంతర్జాతీయ క్రికెట్?కు వీడ్కోలు పలికాడు. తాను అన్ని ఫార్మాట్ల క్రికెట్ నుంచి తప్పుకుంటున్నట్లు శుక్రవారం ప్రకటించాడు. తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ఇన్‌స్టాలో ప్రకటిస్తూ పోస్ట్ షేర్ చేశాడు. కెరీర్?లో తనకు సహాయ సహకారాలు అందించిన కుటుంబ సభ్యులు, ఐపీఎల్ ఫ్రాంచైజీలు, అభిమానులకు ఈ సందర్భంగా థాంక్స్ చెప్పాడు.కాగా, 36ఏళ్ల పీయూష్ 2007 టీ20 ప్రపంచ కప్, 2011 వన్డే వరల్డ్ కప్ గెలిచిన భారత జట్టులో సభ్యుడు. భారత్ తరఫున మూడు టెస్టులు, 25 వన్డేలు, 7 టీ20లు ఆడాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఎక్కువగా అవకాశాలు దక్కలేదు. అంతర్జాతీయ క్రికెట్?లో పీయూశ్ ఆఖరి మ్యాచ్ ఆడి దశాబ్దం దాటింది. 2012 డిసెంబర్?లో ఇంగ్లాండ్?పై లాస్ట్ మ్యాచ్ అడాడు. టెస్టుల్లో 7, వన్డేల్లో 32, టీ20ల్లో 4 వికెట్లు కూల్చాడు.అయితే అంతర్జాతీయ క్రికెట్?లో రాణించలేకపోయినా, ఫ్రాంచైజీ క్రికెట్‌లో పీయూష్ చావ్లా సత్తా చాటుకున్నాడు. ఐపీఎల్? మాత్రం అదరగొట్టాడు. కోల్?కతా నైట్?రైడర్స్, ముంబయి ఇండియన్స్ జట్ల తరఫున ఆడాడు. కెరీర్?లో 192 మ్యాచ్?ల్లో 192 వికెట్లు పడగొట్టాడు. అలాగే 446 ఫస్ట్ క్లాస్ వికెట్లు, 319 టీ20 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్‌లో పలు టీమ్‌ల తరఫున ఆడాడు. 2012, 2014లో ఐపీఎల్ టైటిల్ గెలిచిన కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు.

# ఆర్‌సీబీ నుంచి నలుగురు ఔట్..

ఐపీఎల్ 2025 సీజన్‌లో అసాధారణ ప్రదర్శన కనబర్చిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) 18 ఏళ్ల కలను సాకారం చేసుకుంది. రజత్ పటిదార్ సారథ్యంలో తొలి టైటిల్‌ను అందుకుంది. ఈ విజయంతో విరాట్ కోహ్లీ అలుపెరుగని కృషికి ఫలితం దక్కింది. ఈ టోర్నీలో విజేతగా నిలిచినా.. జట్టులో కొన్ని లోపాలున్నాయి. అప్‌కమింగ్ సీజన్‌కు ముందు ఈ బలహీనతలను అధిగమించి జట్టును మరింత బలోపేతం చేసుకునే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే జట్టుకు భారంగా మారిన ఓ ఐదుగురు ఆటగాళ్లను రిలీజ్ చేయనుంది.ఐపీఎల్ 2025 మెగా వేలంలో లియామ్ లివింగ్ స్టోన్‌ను ఆర్‌సీబీ రూ. 8.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. స్పిన్ ఆల్‌రౌండర్‌గా.. మిడిలార్డర్ బ్యాటర్‌గా జట్టుకు ఉపయోగపడుతాడని ఆశించింది. తన పవర్ హిట్టింగ్ జట్టుకు కొండంత అండగా మారుతుందని భావించింది. కానీ అతను మాత్రం ఆర్‌సీబీ అంచనాలను అందుకోలేకపోయాడు. 10 ఇన్నింగ్స్‌ల్లో 112 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో అత్యధిక స్కోర్ 54. ఫైనల్లో పర్వాలేదనిపించాడు. బౌలింగ్‌లో కేవలం 2 వికెట్లు మాత్రమే తీసాడు. అతని స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేదు. దాంతోనే లివింగ్ స్టోన్‌ను వదిలేసి బడ్జెట్‌ను ఆదా చేసుకోవచ్చు.అనామక ప్లేయర్ రసిక్ సలామ్ దార్‌ను రూ. 6 కోట్లకు కొనుగోలు చేసిన ఆర్‌సీబీ.. అతనికి ఎక్కువ అవకాశాలు ఇవ్వలేదు. రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడిన ఈ యువ పేసర్ ఒకే ఒక్క వికెట్ తీసాడు. 10.50 ఎకానమీతో పరుగులు ఇవ్వడంతో ఆర్‌సీబీ అతన్ని పూర్తిగా బెంచ్‌కే ప్రయత్నం చేసింది. ఆర్‌సీబీ అంచనాలను అందుకోలేకపోయిన రసిక్ సలామ్‌దార్‌ను వదిలేసి మరో ఇండియన్ పేసర్‌ను తీసుకోవాలనే యోచనలో ఆర్‌సీబీ ఉన్నట్లు తెలుస్తోంది.ఐపీఎల్ 2025 వేలంలో నువాన్ తుషారను ఆర్‌సీబీ రూ. 1.60 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే టీమ్ కాంబినేషన్‌లో భాగంగా అతనికి తుది జట్టులో చోటు దక్కలేదు. జోష్ హాజెల్ వుడ్ గైర్హాజరీలో ఒకే ఒక్క మ్యాచ్ ఆడిన నువాన్ తుషార 26 పరుగులిచ్చి ఒకే ఒక్క వికెట్ తీసాడు. పరిమిత అవకాశాలే రావడంతో పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. ఓవర్‌సీస్ ఆటగాళ్ల స్లాట్స్ నేపథ్యంలో అతనికి తుది జట్టులో చోటు దక్కలేదు. ఈ క్రమంలోనే అతన్ని ఆర్‌సీబీ వదిలేసే అవకాశం ఉంది.జాకోబ్ బెతెల్ స్థానంలో తాత్కలిక రిప్లేస్‌మెంట్‌గా ఆర్‌సీబీ జట్టులోకి వచ్చిన టీమ్ సీఫెర్ట్‌ను.. రూల్స్ ప్రకారం వచ్చే సీజన్‌కు ముందు ఆర్‌సీబీ వదిలేయనుంది. తాత్కలిక రిప్లేస్‌మెంట్ ఆటగాళ్లను రిటైన్ చేసుకునే అవకాశాన్ని ఫ్రాంచైజీలకు బీసీసీఐ ఇవ్వలేదు. వెస్టిండీస్‌తో సిరీస్ నేపథ్యంలో జాకోబ్ బెతెల్ జట్టుకు దూరమైన సంగతి తెలిసిందే. తాత్కలిక రిప్లేస్‌మెంట్‌గగా జట్టులోకి వచ్చిన టీమ్ సీఫెర్ట్‌కు ఒక్క మ్యాచ్ కూడా ఆడే అవకాశం దక్కలేదు.



# వైవాహిక బంధంలోకి నటుడు అఖిల్

## 8న అన్నపూర్ణలో వివాహ విందు

తన బ్యాచిలర్ లైఫ్‌కు గుడ్‌బై చెప్పేశారు నటుడు అఖిల్ అక్కినేని. శుక్రవారం తెల్లవారుజామున ఆయన వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. తన ప్రియురాలు జైనబ్ రవ్జీతో ఆయన వివాహం వేడుకగా జరిగింది. హైదరాబాద్‌లోని నాగార్జున నివాసంలో జరిగిన ఈ వివాహ వేడుకకు కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితులు, చిరంజీవి కుటుంబం, రాజమౌళి తనయుడు కార్తికేయ, దర్శకుడు ప్రశాంత్ నీల్, నటుడు శర్వానంద్‌తోపాటు పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. దీనికి సంబంధించిన పలు ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. జూన్ 8న రిసెప్షన్ జరగనుంది. అన్నపూర్ణ స్టూడియోస్‌లో జరగనున్న ఈ వివాహ విందుకు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు. దిల్లీకి చెందిన జైనబ్ థియేటర్ ఆర్టిస్ట్ మాత్రమే కాదు, సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ కూడా. ఇండియాలోనే కాదు దుబాయ్, లండన్‌లోనూ ఆర్టిస్ట్‌గా ఆమె రాణించారు. రెండేళ్ల క్రితం అఖిల్‌తో మొదలైన పరిచయం కాస్తా ప్రేమగా మారింది. ఇరు కుటుంబాల అంగీకారంతో ఒక్కటయ్యారు. జైనబ్ తండ్రి జుల్ఫీ రవ్జీ, నాగార్జున కుటుంబాల మధ్య కొన్నేళ్లుగా స్నేహబంధం ఉంది. అంతకుముందు అఖిల్ ఎంగేజ్మెంట్ జరిగినా పెళ్లి దగ్గర ఆగిపోయింది.

# హరిహర వీరమల్లు మరోమారు వాయిదా

## అధికారికంగా ప్రకటించిన చిత్ర బృందం



పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తోన్న సరికొత్త చిత్రం 'హరిహర వీరమల్లు'. అనుకున్నట్ఉలగానే వాయిదా పడింది. ఇప్పటికే ఈ సినిమా పలుమార్లు వాయిదా పడిన విషయం తెలిసిందే. జూన్ 12న ఇది విడుదలవుతుందని భావించిన అభిమానులకు మరోసారి నిరాశ ఎదురైంది. 'హరిహర వీరమల్లు' మరోసారి వాయిదా పడినట్లు టీమ్ మరోఆరు అధికారికంగా ప్రకటించింది. అచంచలమైన ఓపిక, నమ్మకంతో 'హరిహర వీరమల్లు' సినిమాకు తోడుగా నిలిచిన అభిమానులు, శ్రేయోభిలాషులు, సినీ ప్రేమికులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. గతంలో ప్రకటించిన విధంగా జూన్ 12వ తేదీకి ఈ చిత్రాన్ని మీ ముందుకు తీసుకురావడానికి అవిశ్రాంత ప్రయత్నాలు చేస్తున్నాం. ఎంతో శ్రమించినప్పటికీ వివిధ కారణాల వల్ల ఆ రోజు సినిమాని విడుదల చేయలేకపోతున్నాం. కష్టమైనప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. పవన్ కల్యాణ్ ఇమేజ్‌ను దృష్టిలోఉంచుకుని దీనిని మరింత గొప్పగా తీర్చిదిద్దాలనేది మా ఆలోచన. ప్రతి ఫ్రేమ్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, అద్భుతమైన చిత్రంగా మలిచే ప్రయత్నంలో నిమగ్నమై ఉన్నాం. అందుకే మేము మరికొంత సమయం తీసుకుంటున్నాం. మీ ఎదురుచూపులకు బహుమతిగా గొప్ప చిత్రాన్ని అందిస్తామని హామీ ఇస్తున్నాం అని టీమ్ ప్రకటించింది. సోషల్‌మీడియా వేదికగా జరిగే ప్రచారాలను ఏమాత్రం నమ్మవద్దని కోరింది. సినిమాకు సంబంధించిన విషయాలను తామే అధికారికంగా ప్రకటిస్తామని చెప్పింది. అంతేకాకుండా త్వరలోనే ట్రైలర్ రిలీజ్ కానుందని.. కొత్త విడుదల తేదీని కూడా ప్రకటిస్తామని టీమ్ వెల్లడించింది. హిస్టారికల్ యాక్షన్ మూవీగా ఈ సినిమా సిద్ధమవుతోంది. నిధి అగర్వాల్ కథానాయిక. మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో సాగే కథ ఇది. కీరవాణి స్వరాలు అందిస్తున్నారు. రెండు భాగాల్లో దీనిని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.



# అమ్మ నిజంగా దేవకన్యనే..!

'జగదేకవీరుడు అతిలోక సుందరి' చిత్రం ఇటీవలే రీరిలీజ్ అయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తన తల్లి, దివంగత శ్రీదేవిని గుర్తుచేసుకుంటూ ఆమెకు నివాళిగా జాన్వీకపూర్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ పెట్టింది. 'జగదేకవీరుడు అతిలోక సుందరి' పోస్టర్స్ ముద్రించిన డెనిమ్ జాకెట్‌ను ధరించి..ఆ ఫొటోలను ఇన్‌స్టాలో షేర్ చేసింది. 'కొద్దిరోజుల క్రితమే రీరిలీజ్ వెర్షన్‌ను చూశాను. అద్భుతంగా అనిపించింది. అమ్మను చూస్తుంటే నిజంగా దేవకన్యలా అనిపించింది. తన ముద్దుముద్దు మాటలు, చేష్టలు అబ్బురపరిచాయి. చిరంజీవిగారి కామెడీ హైలైట్. ఇంత గొప్ప చిత్రాన్ని అందించిన దర్శకులు రాఘవేంద్రరావుగారి విజన్‌కు హ్యాట్సాఫ్' అని రాసుకొచ్చింది. ఈ పోస్ట్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ప్రస్తుతం జాన్వీకపూర్ తెలుగులో 'పెద్ది' చిత్రంలో నటిస్తున్నది.



# పొట్టి డ్రెస్ లో రెబా.. యమా అందంతో వారెవ్వా!

ముద్దుగుమ్మ, హీరోయిన్ రెబా మోనిక జాన్ గురించి అందరికీ తెలిసిందే. అందం, అభినయంతో తనకంటూ స్పెషల్ క్రేజ్ సంపాదించుకుంది అమ్మడు. తన యాక్టింగ్ అండ్ గ్లామర్ తో యూత్ లో మంచి ఫేమ్ రెబా సొంతం. అదే సమయంలో నెట్టింట బ్యూటీ ఫుల్ యాక్టివ్. ఎప్పటికప్పుడు ఆమె పిక్స్ వైరలవుతుంటాయి. తన ఫ్యాన్స్ అండ్ నెటిజన్లకు తరచూ ట్రీట్స్ ఇచ్చే రెబా.. ఇప్పుడు ఫారిన్ ట్రిప్ లో ఫుల్ ఎంజాయ్ చేస్తోంది. థాయిలాండ్ లో ప్రస్తుతం చిల్ అవుతున్న అమ్మడు.. లేటెస్ట్ గా సోషల్ మీడియాలో తన ట్రిప్ కు సంబంధించిన ఫోటోలు షేర్ చేసింది. ప్రస్తుతం అవి తెగ చక్కర్లు కొడుతున్నాయి. అందరినీ ఆకట్టుకుంటున్నాయి కూడా. "ఎప్పటి నుంచో ఫ్యామిలీ ట్రిప్ కు వెళ్దామనుకుంటున్నా. కానీ పోస్ట్ పోన్ అవుతుంది. ఎట్టకేలకు ఇప్పుడు వెళ్లాను. థాయ్ ల్యాండ్ లో ఎంతో హ్యాపీగా ఎంజాయ్ చేశాం. ఈ ట్రిప్ చాలా స్పెషల్. పుకెట్ లో బెస్ట్ థాయ్ ఫుడ్ ఆస్వాదించాం. పెర్ఫెక్ట్ టూర్ గైడ్ దొరికాడు. మా వైబ్, ఎనర్జీకి సరిపోయారు" అంటూ రాసుకొచ్చింది రెబా. అయితే రెబా పోస్ట్ చేసిన పిక్స్ లో తన ఫ్యామిలీ మెంబర్స్ ఉన్నారు. ఆమె మాత్రం తన అందంతో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది. బ్లాక్ కలర్ పొట్టి డ్రెస్ లో సందడి చేసిన అమ్మడు ఇచ్చిన పోజులు చాలా క్యూట్ గా ఉన్నాయి. సూపర్ పిక్స్ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. క్యూట్ మేడమ్ అంటూ నెట్టింట సందడి చేస్తున్నారు.

# అలా అనడం కరెక్ట్ కాదు

తెలుగు సినిమా అదృష్టంపై ఆధారపడే పరిశ్రమ. ఇక్కడ హిట్టే ముఖ్యం. విజయాలే ఇక్కడ అవకాశాలు తెచ్చిపెడుతుంటాయి. అందుకే ఉన్నంతలో విభిన్న కథల్ని ఎంచుకుంటూ ముందుకెళ్తున్నది తెలుగమ్మాయి రీతూ వర్మ. పాత్రల్లో వైవిధ్యాన్ని చూపిస్తూ తానుంటే సినిమాకెళ్లే ఆడియన్స్‌ని సంపాదించుకుంది. ఈమె నటించిన 'దేవిక అండ డానీ' అనే వెబ్ సిరీస్ నేటి నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో రీతూ మాట్లాడుతూ 'సినిమా అనేది టీమ్ వర్క్.

హిట్టూ, ఫ్లాపూ ఒకరి చేతిలో ఉండదు. హిట్ అయితే క్రెడిట్ ఒకరే కొట్టేయడం, ఫ్లాప్ అయితే ఏ ఒక్క వ్యక్తినో నిందించడం సబబు కాదు. చాలాసార్లు ఫ్లాప్ అయితే హీరోహీరోయిన్లపై నిందలేస్తుంటారు. ఇంకా మాట్లాడితే గోల్డెన్ లెగ్, ఐరన్ లెగ్ అంటూ బిరుదులిచ్చేస్తుంటారు. తొలినాళ్లలో నేను నటించిన సినిమా సరిగ్గా ఆడకపోతే బాధపడేదాన్ని. ఇప్పుడైతే పట్టించుకోవడం మానేశా. సినిమా ఫలితం దైవాధీనం.. అంతే. ప్రస్తుతమైతే నా ఫోకస్ అంతా నటనపైనే. విభిన్నమైన పాత్రలు చేయాలనే కోరిక ఉంది' అని చెప్పుకొచ్చింది రీతూవర్మ.



Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463